ఆంధ్రజ్యోతి

ANDHRAJYOTHY

పెద్దపల్లి జిల్లా వార్తలు

5★

మంగళవారం 27 ఆగస్టు 2024





రుణమాఫీకి దరఖాస్తుల వెల్లువ

- ఇప్పటి వరకు 6,350 దరఖాస్తులు
- అత్యధికంగా రేషన్ కార్డు లేని వారివే..
- పరిశీలన ప్రారంభించిన అధికారులు
- నేటి నుంచి ఇంటింటి సర్వే

(ఆంధ్రజ్యోతి, పెద్దపల్లి)

రుణ మాఫీ కోసం అర్హత ఉండి మాఫీ కానీ రైతుల నుంచి ప్రభుత్వం దరఖాస్తులను ఆహ్వానించడంతో వెల్లువలా దరఖాస్తులు వస్తున్నాయి. ఇప్పటి వరకు 6,350 దరఖాస్తులు రాగా, వాటిని పరిశీలించేందుకు వ్యవసాయశాఖ అధికారులు చర్యలు తీసుకుంటున్నారు. మంగళవారం నుంచి ఇంటింటి సర్వే నిర్వహించేందుకు వ్యవసాయ శాఖ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. రుణ మాఫీ కాని రైతులు ఇళ్ల వద్దకు వెళ్లి రైతుభరోసా పంట రుణమాఫీ యాప్‌లో రైతుల వివరాలు నమోదు చేసి పంచాయతీ కార్యదర్శి సంతకం తీసుకోనున్నారు. యాప్‌లో నమోదైన వివరాలతో రైతులకు రుణమాఫీ కానున్ననదని అధికారులు పేర్కొంటున్నారు. రుణమాఫీ కాని అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా తాము అధికారంలోకి వస్తే రైతులకు రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని కాంగ్రెస్ పార్టీ ప్రకటించింది. కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగా బడ్జెట్ కొరత వల్ల రుణ మాఫీ వెంటనే చేయలేకపోయింది. పార్లమెంట్ ఎన్నికల సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆగస్టు 15వ తేదీ నాటికి రెండు లక్షల రూపాయల వరకు రుణమాఫీ చేస్తామని ప్రకటించారు. అప్పటికే ప్రభుత్వం జారీ చేసిన మార్గదర్శకాల ప్రకారం 2018 డిసెంబరు 12వ తేదీ నుంచి 2023 డిసెంబరు 9వ తేదీ వరకు తీసుకున్న పంట రుణాలను మాఫీ చేస్తామని, రేషన్ కార్డు ఆధారంగా కుటుంబాన్ని పరిగణనలోకి తీసుకుని ఒక కుటుంబంలో రెండు లక్షల వరకు మాఫీ చేస్తామని, ప్రధాని కిసాన్ సమ్మాన్ నిధి పథకం పోర్టల్‌లో ఉన్న డేటాను కూడా అనుసంధానం చేసి రుణ మాఫీ చేస్తామని పేర్కొన్నారు.

● 51,393 మంది రైతులకు రుణ మాఫీ..

ఆగస్టు 15 వరకు రెండు లక్షల రూపాయల వరకు జిల్లాలో మూడు విడతల్లో కలిపి మొత్తం 51,393 మంది రైతులకు 375 కోట్ల 58 లక్షల నాలుగు వేల 931 రూపాయలు మాఫీ చేశారు. మొదటి విడతలో లక్ష రూపాయల వరకు 29,724 మంది రైతులకు 149 కోట్ల 42 లక్షల 22 వేల 297 రూపాయలు మాఫీ కాగా, రెండో విడతలో లక్షన్నర వరకు 13,401 మంది రైతులకు 124 కోట్ల 40 లక్షల 76 వేల 460 రూపాయలు, మూడో విడతలో రెండు లక్షల వరకు 8,268 మంది రైతులకు 101 కోట్ల 75 లక్షల 6 వేల 174 రూపాయలను రైతుల ఖాతాల్లో జమ చేశారు. రుణ మాఫీకి అర్హత ఉండి మాఫీ కాని రైతులు వ్యవసాయ కార్యాలయాలు, బ్యాంకుల చుట్టూ తిరిగారు. ఆధార్ వివరాలు సరిగా లేకపోవడం, రేషన్ కార్డులు లేని వారికి, వివిధ రకాల తప్పులు ఉన్న వారికి రుణాలు మాఫీ కాలేదని గుర్తించిన ప్రభుత్వం దరఖాస్తు చేసుకుంటే వాటిని సవరించి రుణ మాఫీ చేస్తామని మంత్రుల నుంచి సీఎం వరకు ప్రకటించారు. ఈ నెల 20వ తేదీ నుంచి కలెక్టర్ కార్యాలయంలోని హెల్ప్ లైన్ సెంటర్‌లో మండల వ్యవసాయ శాఖాధికారి కార్యాలయాల్లో, రైతువేదికల్లో రైతుల నుంచి వ్యవసాయ శాఖాధికారులు, విస్తీర్ణాధికారులు దరఖాస్తులను స్వీకరిస్తున్నా రు. అన్ని అర్హతలు ఉండి వివిధ కారణాల వల్ల రుణ మాఫీ కానీ వారు జిల్లాలో 17 వేల మంది వరకు రైతులు ఉండవచ్చని అంచనా. వారికి సంబంధించిన మేరకు 242 కోట్ల 85 లక్షల 30 వేల 317 రూపాయలు ఉంటుందని అంచనా. ఇప్పటికే వ్యవసాయ శాఖ అధికారులకు దాదాపు 6,350 దరఖాస్తులు అందాయి. పెద్దపల్లి మండలంలో 3,037 మంది, ఎలిగేడు మండలంలో 1,030 మంది, జూలపల్లి మండలంలో 536 మంది, ఓదెల మండలంలో 958 మంది, కాల్వశ్రీరాంపూర్ మండలంలో 1,060 మంది, సుల్తానాబాద్ మండలంలో 1,942 మంది, కమాన్‌పూర్ మండలంలో 578 మంది, మంథని మండలంలో 3,104 మంది, ముత్తారం మండలంలో 477 మంది, రామగిరి మండలంలో 690 మంది, అంతర్గాం మండలంలో 134 మంది, పాలకుర్తి మండలంలో 718 మంది, రామగుండం మండలంలో 461 మంది రైతులు ఉన్నట్లు బ్యాంకు అధికారులు గుర్తించినట్లు సమాచారం.

● త్వరగా రుణ వివరాలు ఇవ్వని బ్యాంకర్లు..

ఈ నెల 24వ తేదీ వరకు రేషన్ కార్డులు లేని రైతులు 3,270 మంది, రెండు లక్షలకు పైగా రుణాలు తీసుకున్న వారు 635 మంది, ఆధార్ తప్పులు ఉన్న రైతులు 212 మంది, పేరు తప్పుపడిన రైతులు 462 మంది, బ్యాంకుల కారణంగా 207 మంది, సహకార సంఘాల పరిధిలో 22 మంది, పట్టాదారు పాసు పుస్తకాల సమస్యలు ఉన్న రైతులు 431 మంది, ప్రభుత్వం జమ చేసినా కూడా రైతుల ఖాతాల్లో జమ కానీ వారు 91 మంది, ఇతర కారణాల వల్ల 51 మంది రైతులు రుణమాఫీ కోసం దరఖాస్తు చేసుకున్నారు. వరుసగా ఆది, సోమవారాలు సెలవు దినాలు కావడంతో ఈ నెలాఖరులోగా 10 వేలకు పైగా దరఖాస్తులు వచ్చే అవకాశాలున్నాయని వ్యవసాయ శాఖాధికారులు అంచనా వేస్తున్నారు. దరఖాస్తు చేసుకోవాలనుకుంటున్న రైతులకు ఆయా బ్యాంకుల్లో పొందిన పంట రుణాల వివరాలను త్వరగా అందజేయక పోవడంతో వారు దరఖాస్తు చేసుకోలేకపోతున్నారు. ఈ విషయమై జిల్లా అధికారులు స్పందించి తమకు త్వరగా వివరాలు ఇచ్చే విధంగా చర్యలు చేపట్టాలని రైతులు కోరుతున్నారు. వచ్చిన దరఖాస్తులను వ్యవసాయశాఖ అధికారులు పరిశీలించడం ప్రారంభించారు.



గోదావరిఖనిలో ఉట్టి కొడుతున్న చిన్నారి

కృష్ణం వందే జగద్గురుమ్

- జిల్లాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు
- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు
- ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమాలు

8

పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యం

- ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్



. సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను అందజేస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

గోదావరిఖని, ఆగస్టు 26: పేద ప్రజలకు కార్పొరేట్ వైద్యం అందించడమే లక్ష్యమని రామగుండం ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్ అన్నారు. సోమవారం రామగుండం, అంతర్గాం, పాలకుర్తి మండలాలకు చెందిన 108 మంది లబ్ధిదారులకు రూ.61.7లక్షల సీఎం సహాయ నిధి చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేద ప్రజల ఆరోగ్యం కోసం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి పెద్దపీట వేస్తున్నారన్నారు. రామగుండంలో ప్రజలకు ఏ ఆపద వచ్చినా అందుబాటులో ఉండి వారిసమస్యలు పరిష్కరించేందుకు కృషిచేస్తానని చెప్పారు. ఏకకాలంలో రైతులకు రూ.2లక్షల రుణ మాఫీ చేసిన ఏకైక ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి అని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ఇచ్చిన ఆరు గ్యారంటీ పథకాలను అమలు చేస్తామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కార్పొరేటర్లు పాల్గొన్నారు.

పీవోడబ్ల్యూ మహాసభల పోస్టర్ ఆవిష్కరణ

యైటింక్లయిన్‌కాలనీ, ఆగస్టు 26: ప్రగతిశీల మహిళా సంఘం ఏడో మహాసభల పోస్టర్‌ను సోమవారం స్థానిక ఐఎఫ్‌టీయూ కార్యాలయంలో పీవోడబ్ల్యూ ఆధ్వర్యంలో ఆవిష్కరించారు. ఈనెల 31న హైద్రాబాద్‌లో పీవోడబ్ల్యూ మహాసభ, సెప్టెంబరు 1, 2తేదీల్లో మహాసభలు జరగనున్నాయని జిల్లా ఉపాధ్యక్షురాలు బుచ్చమ్మ తెలిపారు. పీవోడబ్ల్యూ ఏర్పడి 50 ఏళ్లు గడిచిందని, మహిళలపై వివక్ష, దాడులపై అనేక పోరాటాలు చేసినట్టు తెలిపారు. పని స్థలాల్లో మహిళలపై అఘాయిత్యాలు ఎక్కువయ్యాయని, కోల్‌కత్తా మెడికల్ కాలేజీ ఘటన అమానుషమైనదని అన్నారు. మహిళల రక్షణకు చట్టాలు అమలులో ఉన్నా మహిళలకు అవి రక్షణ కల్పిస్తున్నాయా అనే అనుమానాలు కలుగుతున్నట్టు బుచ్చమ్మ అన్నారు. మహాసభలకు జిల్లా నుంచి అధికసంఖ్యలో మహిళలు పాల్గొనాలని కోరారు. కార్యక్రమంలో స్వరూప, పద్మ, ఆర్ లక్ష్మీ, రమ, లక్ష్మి పాల్గొన్నారు.

ప్రభుత్వ భూములు ఆక్రమించిన వారిపై చర్యలు తీసుకోండి

- ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్

కాల్వశ్రీరాంపూర్, ఆగస్టు 26: ప్రభుత్వ భూములను ఆక్రమించిన వారిపై కూడా కాంగ్రెస్ ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు అంబాల రాజేందర్‌మాదిగ ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. ప్రభుత్వం హైడ్రా పేరుతో హైదరాబాదులో ఉన్న చెరువుల కుంటల శిఖంలో అక్రమంగా నిర్మించుకున్న భవనాలను కూల్చివేస్తున్నట్లే, ఎందరో భూస్వాములు, వ్యాపారులు, ధనవంతులు గ్రామీణ ప్రాంతాల్లో అక్రమంగా ప్రభుత్వ భూములు కబ్జా చేసి సంబంధిత రెవెన్యూ అధికారుల ద్వారా పట్టాలు చేయించుకొని దర్జాగా దున్నుతున్నారన్నారు. దళిత, నిరుపేదలకు చెందాల్సిన భూములు గతంలో తహసీల్దార్లు వ్యవ సాయ భూములు ఉన్నవాళ్లకే లంచాలు తీసుకుని పట్టాలు చేశారని అంబాల రాజేందర్ ఆరోపించారు. గ్రామీణ ప్రాంతాల్లో వ్యవసాయ భూములు ఉన్నవారు కూడా రెవెన్యూ అధికారుల అండదండలతో ప్రభుత్వ భూములు పట్టాలు చేసుకున్నారని, ఈ విషయంపై ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం దృష్టిసారించాల న్నారు. ప్రభుత్వ భూములు ఆక్రమించుకున్న వారిపై సర్వే చేసి వారి పట్టాలను రద్దు చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

పెద్దపల్లి పట్టణాభివృద్ధికి ప్రత్యేక కృషి

- ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు



రోడ్డును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే విజయరమణారావు

పెద్దపల్లిటౌన్, ఆగస్టు 26: పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రత్యేక కృషి చేస్తానని ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. పెద్దపల్లి పట్టణం మసీద్ చౌరస్తా నుంచి అమర్ చంద్ విగ్రహం వరకు, పైడ బజార్ నుంచి చాకలి ఐలమ్మ విగ్రహం వరకు రోడ్డు విస్తరణ, ఎల్లమ్మ గుండమ్మ చెరువు హనుమాన్ టెంపుల్ చౌరస్తా నుంచి ఎల్లమ్మ టెంపుల్ వరకు రోడ్ల నిర్మాణం కోసం జరుగుతున్న పనులపై మున్సిపల్ కమిషనర్‌ను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే విజయరమణారావు మాట్లాడారు. పెద్దపల్లి పట్టణంలో అంతర్గత రోడ్లను కలుపుతూ సీసీ రోడ్లు, అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు వేయనున్నట్లు తెలిపారు. ప్రధాన రహదారుల వెంట సెంట్రల్ లైటింగ్ సిస్టం ఏర్పాటు చేస్తామన్నారు. గతంలో మాదిరిగా కాకుండా రోడ్ల నిర్మాణాలు డిజిటలైజేషన్ సిస్టంలో వేసేలా చర్యలు తీసుకోవాలని స్థానిక అధికారులను ఎమ్మెల్యే ఆదేశించారు. పట్టణంలో ట్రాఫిక్ సమస్యలను దృష్టిలో ఉంచుకొని రోడ్ల విస్తరణకు చర్యలు చేపడతామన్నారు. వచ్చే నెలాఖరులోగా పట్టణంలోని ప్రతీవార్డులో రోడ్లు, డ్రైనేజీ నిర్మాణాలు దశల వారీగా ప్రారంభించి త్వరగా పూర్తి చేస్తామని అన్నారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాల్లో నాణ్యత పాటించాలని అధికారులను ఆదేశించారు. పెద్దపల్లి పట్టణ అభివృద్ధికి ప్రజలు సహకరించాలని కోరారు. అభివృద్ధి, సంక్షేమమే ఎజెండాగా కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజల కోసం పని చేస్తుందని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ వెంకటేష్, కౌన్సిలర్లు, సయ్యద్ మస్రత్, బుతగడ్డ సంపత్, నూగిళ్ళ వీరేష్, ఉప్పు రాజు, బుషనవేన సురేష్‌గౌడ్, ఎరుకల రమేష్, మున్సిపల్ అధికారులు, కాంగ్రెస్ నాయకులు, పట్టణ ప్రజలు పాల్గొన్నారు.

యజ్ఞంలా సభ్యత్వ నమోదు చేపట్టాలి



సమావేశంలో మాట్లాడుతున్న సిర్పూర్ ఎమ్మెల్యే పాల్వాయి హరీష్‌బాబు

పెద్దపల్లిటౌన్, ఆగస్టు 26: నియోజకవర్గంలోని ప్రతీ బూత్ యజ్ఞంలా సభ్యత్వాలు చేయించేలా బీజేపీ శ్రేణులు పని చేయాలని భారతీయ జనతా పార్టీ సిర్పూర్ ఎమ్మెల్యే, సభ్యత్వ నమోదు వర్క్‌షాప్ జిల్లా ఇన్‌చార్జి పాల్వాయి హరీష్‌బాబు కార్యకర్తలకు పిలుపునిచ్చారు. సోమవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన సభ్యత్వ నమోదు కార్యక్రమానికి హరీష్‌బాబు ముఖ్య అతిథిగా విచ్చేసి మాట్లాడారు. ఒక పవిత్ర యజ్ఞంలా సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని చేపట్టాలని తెలిపారు. బీజేపీ ఒక విభిన్నమైన ఆలోచన విధానం, ప్రత్యేకమైన సిద్ధాంతం కలిగిన పార్టీ అన్నారు. ఇందులో పనిచేసే కార్యకర్తలు దేశహితం, ధర్మహితం మాత్రమే చూస్తారని, అలాంటి కార్యకర్తలు కేవలం బీజేపీలోనే కనిపిస్తారన్నారు. ప్రపంచంలో అత్యంత క్రమశిక్షణ గల పార్టీగా గుర్తింపు పొందిన బీజేపీలోకి కొత్తవారిని చేర్పించాలని, వారందరికీ సభ్యత్వం కల్పించాలని కోరారు. జిల్లాలో 50 వేల సభ్యత్వాలు నమోదు చేయించాలని, అందుకోసం సమయం కేటాయించాలని సూచించారు. త్వరలో జరగబోయే సర్పంచ్ ఎన్నికలే లక్ష్యంగా కార్యకర్తలు సభ్యత్వ నమోదులో భాగస్వాములు కావాలని సూచించారు. సమావేశంలో నాయకులు కందుల సంధ్యారాణి, మేరుగు హన్మంత్‌గౌడ్, శిలారపు పర్వతాలు, క్యాతం వెంకటరమణ, పోల్సాని సంపత్‌రావు, ఒల్లాల తిరుపతి, తంగెడ రాజేశ్వర్‌రావు, కావేటి రాజగోపాల్, సోమారపు లావణ్య, దాడి సంతోష్, ఉప్పు కిరణ్, శిలివేరు సంపత్, సోడాబాబు, ఈర్ల శంకర్, మల్లారపు అరుణ్, వేల్పుల రమేష్, మోర మనోహర్ పాల్గొన్నారు.

గురుకుల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు

సుల్తానాబాద్, ఆగస్టు 26: మండలంలోని గర్రెపల్లి సాంఘిక సంక్షేమ శాఖ గురుకుల బాలికల కళాశాలలో స్పాట్ అడ్మిషన్లు ఇవ్వడం జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఒక ప్రకటనలో తెలిపారు. కళాశాలలో ఇంటర్ హెచ్‌ఈసీ, సీఈసీ గ్రూప్‌లో కొన్నిసీట్లు ఖాళీ ఉన్నాయని, ఆసక్తి గల వారు ఒరిజనల్ సర్టిఫికెట్లతో 28లోగా కళాశాల సమయాల్లో నేరుగా సంప్రదించాలని ప్రిన్సిపాల్ సూచించారు.

కనకం రమణయ్యకు కళారత్న అవార్డు

కోల్‌సిటీటౌన్, ఆగస్టు 26: గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షుడు, గోదావరిఖనికి చెందిన కళాకారుడు, కనకం రమణయ్య కళారత్న అవార్డు అందుకున్నాడు. ఇటీవల కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలంలో తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ, కళారవళి కల్చరల్ అసోసియేషన్ హుజూరాబాద్ వారు నిర్వహించిన తెలంగాణ రాష్ట్రస్థాయి కళోత్సవాలలో కనకం రమణయ్యకు తెలంగాణ కళారత్న అవార్డుతో సత్కరించారు. అవార్డును శంకరపట్నం సీఐ కొత్తపల్లి రవి, సంస్థ అధ్యక్షులు విష్ణుదాస్ గోపాల్‌రావు, కన్నా దొరై రాజు, సీనియర్ కళాకారుల చేతుల మీదుగా రమణయ్య అవార్డు అందుకున్నారు.

సీతంపేటలో వైద్య శిబిరం

- 'ఆంధ్రజ్యోతి' కథనానికి స్పందన



వైద్య పరీక్షలు నిర్వహిస్తున్న వైద్యాధికారి

ముత్తారం ఆగస్టు 26: మండలంలోని సీతంపేట గ్రామంలో సోమవారం వైద్య శిబిరం నిర్వహించారు. ఈ నెల 24 'ఆంధ్రజ్యోతి'లో 'జ్వరాల బారిన పడిన సీతంపేట' అనే శీర్షికతో కథనం రాగా అధికారులు స్పందించారు. మండల వైద్యాధికారి డాక్టర్ అమరేందర్‌రావు, మండల పరిషత్ అభివృద్ధి అధికారి సురేష్, మండల ప్రత్యేక ఆధికారి రాజేందర్‌తో కలిసి గ్రామంలో జ్వర పీడితులను గుర్తించి వైద్య పరిక్షలు నిర్వహించారు.

ఈ సందర్భంగా 112 మందికి ఓపీ చుశారు. 36 మందికి మలేరియా పరీక్షలు, 16 మందికి డెంగ్యూ పరీక్షలు చేశారు. ఇందులో పాజిటివ్ వచ్చిన వారికి ఆసుపత్రికి రిఫర్ చేశారు. సాధారణ జ్వరాలకు మందులు పంపిణీ చేశారు. అనంతరం పరిసరాలను పరిశుభ్రం చేయాలని, పరిసరాల పరిశుభ్రత మీద ప్రజలకు అవగాహన కల్పించాలని అధికారులకు సూచించారు. మూడు రోజులు ఫాగింగ్ చేయాలని తెలిపారు.

షరతులు లేని రుణమాఫీని అమలు చేయాలి

-సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు కలవేన శంకర్



సమావేశంలో మాట్లాడుతున్న కలవేన శంకర్

పెద్దపల్లిటౌన్, ఆగస్టు 26: రాష్ట్ర రైతాంగానికి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు షరతులు లేని రుణమాఫీని అమలు చేయాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యుడు కలవేన శంకర్ డిమాండ్ చేశారు. జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్‌హాల్‌లో సోమవారం జిల్లా కార్యదర్శి తాండ్ర సదానందం అధ్యర్యంలో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్యఅతిథిగా కలవేన శంకర్ హాజరై మాట్లాడారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 10 సంవత్సరాలు అధికారంలో ఉండి రైతులను, బడుగు బలహీనవర్గాలను మోసం చేసిందన్నారు. అందుకే ప్రజలు కాంగ్రెస్ వైపు మొగ్గుచూపారన్నారు. ఎన్నికల్లో ప్రజలకు, రైతులకు కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని, ఎలాంటి షరతులు లేకుండా రైతులందరికీ రెండు లక్షల రుణమాఫీని అమలు చేయాలని డిమాండ్ చేశారు. రుణమాఫీపై రైతుల్లో నెలకొన్న ఆందోళన ప్రభుత్వం దృష్టి తీసుకెళ్లడానికి ఈనెల 27న అన్ని కలెక్టరేట్ కార్యాలయం ఎదుట తెలంగాణ రాష్ట్ర రైతు సంఘం నిర్వహిస్తున్న ఆందోళనకు సీపీఐ మద్దతు ప్రకటిస్తుందని తెలిపా రు. కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం మూడోసారి అధికారం చేపట్టి అధిక ధరలు దేశ ప్రజలపై మోపిందన్నారు. దానికి నిరసనగా వచ్చేనెల రెండో తేదీన అధిక ధరలపై కేంద్ర ప్రభుత్వంపై నిరసన కార్యక్రమాలు చేపడతామని తెలిపారు. అమరవీరు ల త్యాగాల ఫలితంగానే తెలంగాణ వచ్చిందని సెప్టెంబరు 11 నుచి 17 వరకు రాష్ట్రంలో అమరవీరులకు జోహార్లు అర్పిస్తూ వారి ఆశయ సాధన కోసం కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. అలాగే ట్యాంకుబండ్‌పై మొగ్దూం మొహినుద్దీన్, రావి నారాయణరెడ్డి, బద్దం ఎల్లారెడ్డి విగ్రహాలను ఏర్పాటు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సీపీఐ సహ కార్యదర్శి గోశిక మోహన్, రామగుండం నగర కార్యదర్శి కనకరాజ్, జిల్లా కార్యవర్గ సభ్యులు కోడం స్వామి, తాళ్లపల్లి మల్లయ్య, గౌతమ్ గోవర్ధన్, ఏఐటీయూసీ జిల్లా కార్యదర్శి కడారి సునీల్ పాల్గొన్నారు.

ఆంధ్రజ్యోతి CLASSIFIEDS

ఒరిజినల్ పాస్‌పోర్ట్ పోయినది

★ ఆకిపల్లి చంద్రశేఖర్ తండ్రి: ... నివాసం : 11-6, హౌజింగ్‌బోర్డ్, కరీంనగర్ జిల్లా తేది : 10-08-2024 రోజున ... పాస్‌పోర్ట్ నెం.K 2590422, జారీ తేది : 10-04-2012, ... 77949 90711

AJK-15843

CHANGE OF NAME

★ I, ABDUL REHANA BEGUM W/O. LATE. ABDUL KHALEEL R/O. H.NO :- 5-3-9, HAZARI STREET, JAGTIAL, DIST. JAGTIAL. SHALL HENCE FORTH BE KNOWN AS REHANA BEGUM

AJK-201563S

3+2 స్కీం కలదు

పాఠకులకు ముఖ్య గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగినరీతిలో నిజానిజాలు క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు ప్రకటించిన లేదా ప్రచురించిన క్లెయిమ్‌లతో ఆంధ్రజ్యోతి సంస్థకు ఏ విధమైన సంబంధంలేదు. ప్రకటనలకు సంబంధించి పాఠకులు బ్యాంక్ అకౌంట్ల ద్వారా / ఇతరత్రా నమ్మించబడిన / క్లెయిమ్స్‌కు, చట్ట వ్యతిరేక మోసాలకు ప్రకటనదారునితో జరుపబడు లావాదేవీలకు ఆంధ్రజ్యోతి సంస్థ/ యాజమాన్యం ఎటువంటి బాధ్యత వహించదు.

పాఠకులు ఈ విషయాన్ని ముఖ్యంగా గమనించగలరు.

మేనేజర్ - ఏడివిటి

ఆంధ్రజ్యోతిలో క్లాసిఫైడ్ ప్రకటనలకై సంప్రదించండి

కరీంనగర్ :- సెల్ : 9703618691, 9985410640

జగిత్యాల :- సెల్ : 99854 11262

మెట్‌పల్లి :- సెల్ : 70131 42966

వేములవాడ, సిరిసిల్ల :- సెల్: 99854 11063

పెద్దపల్లి :- 95509 00238

ఆంధ్రజ్యోతి లో మీ శ్రేయస్సు కోరే వారికి అందించండి...

పదవీ విరమణ శుభాకాంక్షలు



మీ ఆత్మీయులలో..

మీ సహోద్యోగులలో...

మీ కుటుంబ సభ్యులలో...

ఎవరైనా రిటైర్ అవుతున్నారా ?

అందిస్తుంది సులువైన మార్గం పదవీ విరమణ ప్రకటనలకు 25% రాయితీ కల్పిస్తుంది

అలాంటి వారు తమ విధి నిర్వాహణలోని అనుభవాలు, సలహాలు, సూచనలు ఇచ్చి మీ అభివృద్ధికి మార్గదర్శకులై ఉంటారు. అయితే వారికి తీపి గుర్తుగా, మీ అమూల్యమైన కానుకగా ఆంధ్రజ్యోతి ద్వారా అందించండి... పదవీ విరమణ శుభాకాంక్షల అక్షర సుమాంజలులు...

ఆంధ్రజ్యోతి కార్యాలయం ప్రకటనల విభాగము

కరీంనగర్ సెల్ : 99854 11278, 99859 21353, 97036 18691, 99854 10640, పెద్దపల్లి సెల్ : 95509 00238

జగిత్యాల సెల్: 99854 11262 , మెట్‌పల్లి సెల్: 70131 42966,

వేములవాడ, సిరిసిల్ల సెల్: 99854 11063

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35ఎంఎం ఏ/సి - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
సంగీత 70 - ఆర్.సి.పురం
ఈశ్వర్ 70 - అత్తాపూర్
శ్రీలక్ష్మీ/ఇంద్ర గోల్డ్ - కర్మన్‌ఘాట్
శివశక్తి 70ఎంఎం - కాప్రా

చీర మెడకు బిగుసుకుని మహిళ మృతి

కరీంనగర్ క్రైం, ఆగస్టు 26 : కొత్తపల్లి మండలం చింతకుంటకు చెందిన అవురకొండ లక్ష్మి(40) అనే మహిళ మద్యం మత్తులో చీర మెడకు చుట్టుకోగా ఉరి బిగుసుకుని మరణించిందని కొత్తపల్లి పోలీసులు తెలిపారు. లక్ష్మి కొంత కాలంగా మద్యానికి అలవాటుగా మారి మద్యం కోసం కుటుంబ సభ్యులను వేధించేది. ఆదివారం ఉదయం నుంచి మద్యం సేవిస్తూ ఉంది. ఆమె భర్త, కూతురులు పని ఉందని బయటకు వెళ్లారు. మృతురాలి కూతురు వివాహం ఈనెల 28న జరగాల్సి ఉంది. పెళ్లి ఖర్చులకు అప్పు కోసం బయటకు వెళ్లారు. సాయంత్రం ఇంటికి వచ్చే సరికి ముందు గదిలో లక్ష్మి బోర్లాపడుకుని ఉంది. నిద్రలేపితే మళ్లీ మద్యం కావాలంటుందనే కారణంతో భర్త, కూతురులు ఆమెను నిద్రలేపే ప్రయత్నం చేయలేదు. కొద్దిసేపటికి లక్ష్మి వద్దకు వెళ్లి చూడగా నాలుక కరుచుకుని ఉంది. స్థానికుల సహాయంతో పరిశీలించగా ఆమె మెడకు చీర బిగుసుకుని చనిపోయి ఉంది. మద్యం మత్తులో లక్ష్మి మెడకు చీరను చుట్టుకోగా అది బిగుసుకుని ఊపిరాడక మరణించిందని మృతుడి కూతు రు ఫిర్యాదు చేసింది. ఈ మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు.

బంగారు గొలుసు చోరీ..

తనిఖీ చేసిన పోలీసులు

తంగళ్లపల్లి, ఆగస్టు 26: బంగారు గొలుసు చోరీకి గురైందని ఓ మహిళ పేర్కొనడంతో తంగళ్లపల్లి మండల కేంద్రంలోని తాడూర్ చౌరస్తా వద్ద పోలీసులు బస్సును ఆపి తనిఖీ చేశారు. బాధితురాలి వివరాల ప్రకారం... సిద్దిపేట జిల్లాకు చెందిన పులగోని సౌజన్య ఎల్లారెడ్డిపేట మండలం గొల్లపల్లిలో ఓ శుభకార్యానికి హాజరై స్వగ్రామానికి తిరిగి వెళ్తోంది. ఈక్రమంలో సిరిసిల్ల బస్టాండ్‌లో సిద్దిపేట డిపో బస్సు ఎక్కింది. తన బ్యాగులోని బాక్స్‌లో బంగారు గొలుసు భద్రపర్చుకుంది. తంగళ్లపల్లికి రాగానే బ్యాగు చూసుకున్న బాధితురాలు గొలుసు పోయిన విషయాన్ని డ్రైవర్‌కు చెప్పి బస్సును నిలిపివేసి పోలీసులకు సమాచారం అందించింది. తంగళ్లపల్లి పోలీసులు బస్సులోని ప్రయాణికులు, వారి బ్యాగులను తనిఖీ చేసినా ఫలితం లేకుండా పోయింది. ఈ విషయమై బాధితురాలు సిరిసిల్ల పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయడానికి వెళ్లింది.

కొండగట్టు ఆలయంలో ఏఈ పోస్టు ఖాళీ

నెల రోజుల క్రితం బదిలీపై వెళ్లిన అధికారి

మల్యాల, ఆగస్టు 26: కొండగట్టు ఆంజనేయస్వామి సన్నిధిలో ఇంజనీరింగ్ అధికారి పోస్టు ఖాళీగా ఉంది. ఇక్కడి ఏఈ లక్ష్మణ్‌రావు నెల రోజుల క్రితం సాధరణ బదిలీలలో బాగంగా వేములవాడ రాజరాజేశ్వ రస్వామి దేవస్థానానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో కొత్త వారిని నియమించకపోవడంతో నెల రోజులుగా ఇంజనీరింగ్ పనులు నిలిచి పోయినట్లు అయింది. ఈ దేవస్థానం పరిధిలో ఇంజనీరింగ్ పరిధిలో ఏటా లక్షలాది నిధులతో కొత్త పనులు, మరమ్మతులు చేపడుతుంటారు. ఇవన్నీ ఇంజనీరింగ్ అధికారి పర్యవేక్షణలో కొనసాగుతుండగా నెల రోజులగా పనులు ముందుకు వెళ్లడం లేదని తెలుస్తోంది. ప్రతి సంవత్సరం హనుమాన్ చిన్న, పెద్ద జయంతులు, సమ్మక్క సారక్క జాతర సమయంలో ఇంజ నీరింగ్ శాఖ అధ్వర్యంలో పనులు సాగుతుంటాయి. ప్రస్తుతం ఏఈ లేక పోవడంతో ఇంజనీరింగ్ పనులు పడకేశాయి. దేవాదాయ శాఖ అధికారులు కూడా నెల రోజులుగా పట్టించుకోకపోవడంపై పలువురు విస్మయం వ్యక్తం చేస్తున్నారు.

● డీఈ స్థాయిలో నియమించాలి

కొండగట్టు ఆంజనేయ స్వామి దేవస్థానం రోజురోజుకూ అభివృద్ధి చెందుతుండడంతో అందుకు తగిన అభివృద్ధి పనులు చేపట్టాల్సి ఉంటుంది. ఇందుకు గాను ఇక్కడ ఇంజనీరింగ్ శాఖ డీఈ స్థాయి అధి కారితో మరో ఏఈలను నియమించాల్సి ఉంది. ఇందుకు తగిన స్థాయి లో ప్రస్తుతం పనులు కొనసాగుతుండగా ఒక్క ఏఈ మాత్రమే పర్య వేక్షించారు. ఇప్పుడు ఏఈ కూడా లేని పరిస్థితి ఏర్పడింది. గతంలో చేప ట్టిన, చేపట్టబోయో పనుల కోసం ప్రత్యేక ఇంజనీరంగ్ అధికారు లను నియమించాల్సి ఉంది. ఈ విషయమై దేవస్థానం ఈవో రామ కృష్ణరావు ను వివరణ కోరగా ఏఈ పోస్టు ఖాళీ విషయాన్ని కమిషనర్ దృష్టికి తీసుకెళ్లామని త్వరలోనే నియమించే అవకాశాలు ఉన్నాయని తెలిపారు.

రాజన్న చెంత నిద్ర చేస్తానని..

● మరుసటి రోజు అనంతలోకాలకు

● ఆలయ పార్కింగ్ స్థలంలో వృద్ధురాలి మృతి

వేములవాడ కల్చరల్, ఆగస్టు 26: రాజన్నకు మొక్కుకున్నానని... నిద్ర చేసి వస్తానని.. కుటుంబ సభ్యులతో చెప్పి వారిని పంపించి మరుసటి రోజున ఓ వృద్ధురాలు అనంతలోకాలకు వెళ్లిన సంఘటన ఆ కుటుంబంలో విషాదాన్ని నింపింది. కుటుంబసభ్యుల వివరాల ప్రకారం.. సికింద్రాబాద్‌లోని ఎన్‌బీటీనగర్ పాటిగడ్డకు చెందిన వంగ లచ్చవ్వ (79) కుటుంబ సభ్యులతో కలిసి శనివారం రాజన్న దర్శనానికి వచ్చింది. రాజన్నను దర్శనం చేసుకున్న అనంతరం తాను రాజన్న ఆలయంలో రెండు రోజులు నిద్ర చేస్తానని మొక్కుకున్నానని, మీరు వెళ్లండి అని కుటుంబ సభ్యులకు చెప్పి వారిని పంపించింది. శనివారం రాత్రి రాజన్న ఆలయంలో నిద్రించింది. ఆదివారం ఆలయ ఆవరణలో ఉంది. ఆదివారం రాత్రి కూడా ఆలయ ఆవరణలో నిద్రించింది. సోమవారం తెల్లవారు జామున రాజన్న ఆలయ పార్కింగ్ స్థలం లో మృతి చెంది భక్తులకు కనిపించింది. లచ్చవ్వ ఆదివారం రాత్రి కొంత అనారోగ్యానికి గురై బాధపడుతూ నిద్రించినట్లు భక్తులు తెలిపారు. లచ్చవ్వ వద్ద లభించిన ఆధార్‌కార్డు ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందించామని ఆలయ అధికారులు తెలిపారు.


మోతె చెరువు కబ్జాకు యత్నం



అడ్డుకుంటున్న మత్స్యకారులు

జగిత్యాలరూరల్, ఆగస్టు 26: జగిత్యాల మండలంలో గల మోతె పెద్ద చెరువును ఎఫ్‌టీఎల్ (ఫుల్ ట్యాంక్ లెవల్) పరిధిలోని కొందరు వ్యక్తులు మట్టిపోసి కబ్జాలకు పాల్పడుతుండగా సమాచారం అందుకున్న మత్స్యకారులు సోమవారం అడ్డుకున్నారు. ఈ సందర్భంగా మత్స్యకారులు మాట్లాడుతూ రెండు రోజుల నుం చి ఎఫ్‌టీఎల్ పరిధిలో జేసీబీతో కొందరు మట్టి తీసి చెరువును కబ్జా చేస్తున్నారని ఆరోపించారు. ప్రభుత్వం చెరువులను రక్షించాలని చెబుతున్నా అధికార దాహంతో కొందరు నాయకులు కబ్జాకు పాల్పడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. మోతె చెరువు కబ్జాకు గురికావడంతో మత్స్యకారులు రోడ్డున పడే పరిస్థితి ఏర్పడిందన్నారు. ఇప్పటివరకు మోతె చెరువు ఎఫ్‌టీ ఎల్ పరిధిలోని సుమారు 20 ఎకరాల వరకు భూములను కబ్జా చేసి ఇళ్లు నిర్మించారని, దీంతో చెరువుల విస్తీర్ణం తగ్గిపోయిందన్నారు. కలెక్టర్ స్పందించి ఎఫ్‌టీఎల్ పరిధి నుంచి అక్రమ నిర్మాణాలను తొలగించాలని మత్స్యకారులు కోరుతున్నారు. హైడ్రా తరహాలో జిల్లాలో కూడా ఏర్పాటుచేసి చెరువులను రక్షించాలని మత్స్యకారులు డిమాండ్ చేస్తున్నారు.

ఈ వారమే బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఏ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట
అంజలి 70ఎంఎం - సికింద్రాబాద్
RUSHIKESHWAR FILM 9849076540

నవ్వుల పండుగ... నేడే చూడండి
విజయవంతమైన 2వ వారం



దేవి 70 - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్ 11.00,2.30,6.00,9.00
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND
విశ్వనాథ్ 70 - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,2.15,6.15,9.15
GEETHA FILM DISTRIBUTERS

ఈనెల 30న బ్రహ్మాండమైన విడుదల



SAB CREATIONS THRO PRK FILMS 9154578901 / 8919077130

ఈనెల 30న బ్రహ్మాండమైన విడుదల



ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్
GANESH BHARI - 9296509333

ఈనెల 30న బ్రహ్మాండమైన విడుదల



ONE MEDIA THRO GANESH BHARI 9296509333

ఈనెల 29న బ్రహ్మాండమైన విడుదల



SHIVA SAI FILMS

ఈనెల 30న బ్రహ్మాండమైన విడుదల



SHIVA SAI FILMS

ఈనెల 30న బ్రహ్మాండమైన విడుదల



DEEPA ARTS 9133164555

కొనసాగుతున్న ఎత్తిపోతలు

● ప్రాజెక్టుల్లోకి పెరిగిన ఇన్‌ఫ్లోలు

పెద్దపల్లి/ధర్మారం/రామడుగు, ఆగస్టు 26: జిల్లాలో శ్రీపాద ఎల్లంపల్లి ప్రాజెక్టుకు వరద ప్రవాహం పెరగడంతో మిడ్ మానేరుకు నంది పంప్‌హౌస్ నుంచి నాలుగు మోటార్ల ద్వారా 12,600 క్యూసెక్కుల నీటిని ఎత్తి పోస్తున్నారు. సోమవారం ఉదయం వరకు 27,126 క్యూసెక్కుల ఎగువ ప్రాంతం నుంచి వరద నీరు రాగా, అప్పటి వరకు మూడు మోటార్ల ద్వారా 9,450 క్యూసెక్కుల నీటిని తరలిస్తుండగా, మరొక మోటారును ఆన్ చేసి 12,600 క్యూసెక్కులకు పెంచారు. సాయంత్రం వరకు ఇన్ ఫ్లో 10,478 క్యూసెక్కులకు తగ్గింది. ఎన్టీపీసీ, హైదరాబాద్, జిల్లా తాగునీటి అవసరాలకు 452 క్యూసెక్కుల నీటిని తరలిస్తున్నారు. మొత్తం ఔట్ ఫ్లో 13,052 క్యూసెక్కులు ఉంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి నీటి మట్టం 20.175 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 17.758 టీఎంసీల నీళ్లున్నాయి. రామడుగు మండలంలోని లక్ష్మీపూర్ గాయత్రి పంప్‌హౌస్ నుంచి శ్రీరాజరాజేశ్వర మిడ్ మానేరు జలాశయానికి నీటి విడుదల కొనసాగుతోంది. సోమవారం మూడు పంపుల ద్వారా 9,450 క్యూసెక్కుల నీటిని తరలించారు. సోమవారం నాలుగు పంపులతో నీటి విడుదలను కొన సాగించారు. నంది పంపు హౌస్ నుంచి ఇన్‌ఫ్లో తగ్గడంతో ఒక పంపును నిలిపివేశారు. ఇప్పటి వరకు గాయత్రి పంప్‌హౌస్ నుంచి రాజరాజేశ్వర జలాశయానికి 20 టీఎంసీల నీటిని తరలించినట్లు అధికారులు తెలిపారు.

ప్రాజెక్టుల నీటిమట్టం వివరాలు

ప్రాజెక్టు	ఇన్‌ఫ్లో (క్యూసెక్కుల్లో)	ఔట్ ఫ్లో (క్యూసెక్కుల్లో)	పూర్తి సామర్థ్యం (టీఎంసీల్లో)	ప్రస్తుత నిల్వ (టీఎంసీల్లో)
శ్రీరాంసాగర్	24,073	3,822	80.5	57.316
ఎల్లంపల్లి	10,478	13,052	20.175	17.758
మిడ్ మానేరు	13,200	14,600	27.54	18.82
ఎల్ఎండీ	14,816	216	24.034	7.051

మిడ్‌మానేరుకు 13,200 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో

బోయినపల్లి: మిడ్ మానేరు ప్రాజెక్టులోకి ఎల్లంపల్లి నుంచి గాయత్రి పంప్ హౌస్ ద్వారా 11 వేలు, ములవాగు మానేరు వాగు ద్వారా 2,200 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వచ్చి చేరుతోంది. ప్రాజెక్టు పూర్తి స్థాయి సామర్థ్యం 27.54 టీఎంసీలకు ప్రస్తుతం 18.82 టీఎంసీల నీటి నిల్వ ఉంది. ఎల్ఎండీకి ఐదు గేట్ల ద్వారా 14,600 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. అన్నపూర్ణ రిజర్వాయర్‌కు 3,200 క్యూసెక్కుల నీటిని ఎత్తి పోస్తున్నారు.

ఏడు టీఎంసీలకు చేరిన ఎల్ఎండీ

తిమ్మాపూర్: కరీంనగర్ పరిధిలో దిగువ మానేరు జలాశ యంలో నీటి నిల్వ ఏడు టీఎంసీలు దాటింది. ఎంఎంఆర్ నుంచి సోమవారం ఉదయం 6 గంటల వరకు 6063 క్యూసెక్కుల నీరు వచ్చింది. ఉదయం 9 గంటల సమయానికి 9,800 క్యూసెక్కులకు పెరిగింది. సాయంత్రం వరకు 14,600 క్యూసెక్కులకు పెరిగింది. ఎల్ఎండీ పూర్తిస్థాయి సామర్థ్యం 24.034 టీఎంసీలు కాగా సోమవారం రాత్రి 9 గంటలకు 7.051 టీఎంసీల నీరు నిల్వ ఉంది. ఎంఎంఆర్ నుంచి 14,600 క్యూసెక్కులు, మోయ తుమ్మెద వాగు నుంచి 216 క్యూసెక్కులు, మొత్తం 14,816 క్యూసెక్కుల ఇన్‌ఫ్లో వస్తోంది. మిషన్ భగీరథ, ఇతర అవసరాల కోసం 216 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు.


ధర్మారం మండలం నంది పంప్‌హౌస్ నుంచి విడుదలవుతున్న గోదావరి జలాలు

జమ్మికుంటలో

దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ హాల్టింగ్ ఎత్తివేత

30 ఏళ్లకు పైగా ఆగుతున్న రైలు

జమ్మికుంట, ఆగస్టు 26: వ్యాపార కేంద్రంగా ఉన్న జమ్మికుంటలోని రైల్వేస్టేషన్‌లో కొద్ది రోజుల క్రితం దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ హాల్టింగ్ ఎత్తి వేశారు. హైదరాబాద్ నుంచి హజ్రత్ నిజాముద్దీన్ (12721), నిజాముద్దీన్ నుంచి హైదరాబాద్ (12722) వరకు వెళ్లే ఎక్స్‌ప్రెస్ రైళ్లు గత 30సంవత్సరాలకు పైగా జమ్మికుంట రైల్వేస్టేషన్‌లో ఆగుతుండేది. ఇటీవల హాల్టింగ్ ఎత్తివేయడంతో ప్రయాణికులు అవస్థ లు పడుతున్నారు. జమ్మికుంట మండలంతో పాటు పరిసర మండలాలకు చెందిన గ్రామాల ప్రజలు ఇటు హైదరాబాద్ నుంచి కాగజ్‌నగర్ వరకు నిత్యం రాకపోకలు కొనసాగిస్తుంటారు. జమ్మికుంటకు చెందిన వ్యాపారులు, విద్యార్థులు, ఉద్యోగులు, చిరు వ్యాపారులు హైదరాబాద్‌లో తమ పనులను ముగించుకొని రాత్రి సమయంలో హైదరాబాద్ నుంచి జమ్మికుంటకు చేరుకోవ డానికి దక్షిణ్ ఎక్స్‌ప్రెస్ ఎంతో అనుకూలంగా ఉండేది. హాల్టింగ్ ఎత్తివేయడంతో ఈ ప్రాంత ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌కు జమ్మికుంటలో హాల్టింగ్ ఉన్నట్లు రైల్వే సమాచారాన్ని తెలిపే యాప్‌లలో చూపిస్తోంది. జమ్మికుంటకు చెందిన ప్రయాణికులు తర్వాత స్టేషన్ పెద్దపల్లిలో దిగి జమ్మికుంటకు చేరుకుంటున్నారు. కరీంనగర్ పార్లమెంట్ సభ్యులు, కేంద్ర మంత్రి బండి సంజయ్‌కుమార్ చొరవ తీసుకుని దక్షిణ్ ఎక్స్‌ప్రెస్‌ను జమ్మికుంట రైల్వేస్టేషన్లో హాల్టింగ్ సౌకర్యం కల్పించేలా చూడాలని ప్రజలు కోరుతున్నారు.


జమ్మికుంట రైల్వే స్టేషన్



సీఎంఆర్‌ఎఫ్ నకిలీ బిల్లులపై సీఐడీ విచారణ

ఉమ్మడి జిల్లాలో నాలుగు ప్రైవేట్ ఆసుపత్రులపై క్రిమినల్ కేసులు

కరీంనగర్ క్రైం, ఆగస్టు 26: నకిలీ బిల్లులు చూపించి ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్‌ఎఫ్) నుంచి అక్రమంగా కోట్ల రూపాయలు స్వాహా చేసిన ప్రైవేట్ ఆసుపత్రులపై సీఐడీ రాష్ట్ర వ్యాప్తంగా క్రిమినల్ కేసులు నమోదు చేసింది. గత ప్రభుత్వ హయాంలో నకిలీ బిల్లులతో కోట్ల రూపాయలు స్వాహా చేసిన కుంభకోణంలో ప్రైవేట్ ఆసుపత్రుల సిబ్బంది, రాజకీయపార్టీల నాయకులు, అధికారులున్నట్లు తెలిసింది. గత ప్రభుత్వంలో జరిగిన ఈ కుంభకోణంపై సీఎం రేవంత్‌రెడ్డి సీఐడీ విచారణకు ఆదేశించారు. దీంతో రంగంలోకి దిగిన సీఐడీ పోలీసు అధికారులు విచారణను చేపట్టారు.

ఎమ్మెల్యేలకు సంబంధించిన నకిలీ లెటర్ ప్యాడ్‌లు, ఔషధాలు, ల్యాబ్ రిపోర్ట్‌లు, ఇతర పత్రాలకు సంబంధించి నకిలీ రశీదులు, పత్రాలతో కొందరు సీఎంఆర్‌ఎఫ్ బిల్లులు పొందారని సీఐడీ విచారణలో వెల్లడైనట్లు సమాచారం. ఈ మేరకు ఉమ్మడి జిల్లాలోని నాలుగు ప్రైవేట్ ఆసుపత్రుల పై సీఐడీ క్రిమినల్ కేసులు నమోదు చేసినట్లు తెలిసింది. జమ్మికుంట (సప్తగిరి), పెద్దపల్లి (శ్రీసాయి), గోదావరిఖని ప్రాంతాల్లోని ప్రైవేట్ ఆసుపత్రులపై క్రిమినల్ కేసులు నమోదు చేసిన సీఐడీ అధికారులు చర్యలకు రంగం సిద్ధం చేసినట్లు తెలిసింది. సీఐడీ అధికారులు ఇప్పటికే కొందరిని విచారించి వాంగ్మూలం రికార్డు చేసినట్లు తెలిసింది. కేసులు నమోదైన ఆసుపత్రుల్లో తనిఖీలు నిర్వహించిన సీఐడీ అధికారులు నకిలీ రశీదులు, ఇతర రికార్డులు స్వాధీనం చేసుకున్నట్లు సమాచారం. ఈ వ్యవహారంలో కొందరు రాజకీయ నాయకులున్నట్లు తెలిసింది.

ఏడాదికాలంగా సీఎంఆర్ ఎఫ్ బిల్లులు పొందిన లబ్ధిదారుల జాబితా ప్రకారం ఉమ్మడి జిల్లావ్యా ప్తంగా ఉన్న లబ్ధిదారుల ఇళ్లకు వెళ్లి సీఐడీ అధికారులు విచారణ చేపట్టగా చాలా బిల్లులు నకిలీవని తేలినట్లు సమాచారం. కొన్ని కేసుల్లో వైద్యం పొందలేదని, వారి పేరిట వచ్చిన సీఎంఆర్‌ఎఫ్ బిల్లులో లబ్ధిదారులకు కొంత డబ్బులు అందజేసిన మధ్యవర్తులు మిగతా సొమ్ములు కాజేసినట్లు విచారణలో వెల్లడైందని తెలిసింది. ఆసుపత్రుల నిర్వాహకులు, సిబ్బంది ప్రమేయంపై లోతుగా విచారణ కొనసాగుతున్నది. ఈ కుంభకోణంతో ప్రమేయం ఉన్న వారిని త్వరలోనే అరెస్టు చేసే అవకాశముంది.

రెస్టారెంట్లలో

మున్సిపల్ అధికారుల సోదాలు

కోరుట్ల, ఆగస్టు 26 : పట్టణంలోని పలు రెస్టారెంట్లు, హోటళ్లలో ము న్సిపల్ అధికారులు సోమవారం సోదాలు నిర్వహించారు. కలెక్టర్ ఆదేశాల మేరకు మున్సిపల్ కమిషనర్ తిరుపతి ఆధ్వర్యంలో సానిటరీ ఇన్‌స్పెక్టర్ బాలే అశోక్ తన సిబ్బందితో దాడులు నిర్వహించారు. పలు రెస్టారెంట్‌లలో కుళ్లిపోయిన ఆహార పదార్థాలను స్వాధీనం చేసుకుని వాటిని పట్టణ శివారులోని డంపింగ్ యార్డులో పూడ్చి పెట్టారు. పరిశుభ్రత పాటించని రెస్టారెంట్, హోటల్ యజమానులకు రూ. 32వేల వరకు జరిమానాలు విధించినట్లు అధికారులు తెలిపారు. ఈ సందర్భంగా మున్సిపల్ కమిషనర్ తిరు పతి మాట్లాడారు. నాణ్యమైన ఆహారం విక్రయించాలని ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో ఉంచుకొని తినుబండారాలను విక్రయించాలని అన్నారు. నాణ్యమైన ఆహారం విక్రయించాలని సూచించారు. ప్రభుత్వ నిబంధనలను పాటించని నిర్వాహకులపై చట్టపరమైన చర్యలు తప్పవని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ సిబ్బంది జగ్గల్ల రమేష్, జవాన్‌లు చిట్యాల గంగరాజం, రమేష్, చిట్యాల రాజుకుమార్‌లతో పాటు పలువురు పాల్గొన్నారు.


నిలువ ఉంచిన చికెన్


కుళ్లిపోయిన ఆహారాన్ని పరిశీలిస్తున్న మున్సిపల్ అధికారులు

ఏసీబీ దాడులతో

రాజన్న ఆలయంలో దిద్దుబాటు చర్యలు

ఆలయంలోని 20 మంది ఉద్యోగుల అంతర్గత బదిలీలు

వేములవాడ కల్చరల్, ఆగస్టు 26 : రాజన్న ఆలయంలో రెండు రోజుల క్రితం నిర్వహించిన ఏసీబీ దాడులతో ఆలయంలో ఈవో వినోద్‌రెడ్డి దిద్దుబాటు చర్యలు చేపట్టారు. ఆలయంలోని పలు విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న 20 మంది ఉద్యోగులను అంతర్గత బదిలీలు చేస్తూ ఉత్తర్వులను విడుదల చేశారు. ఆలయంలో సెంట్రల్ గోదాం, గోశాల, టెంపుల్ సానిటేషన్ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వర్తిస్తున్న నర్సయ్యను గోశాల, టెంపుల్ సానిటేషన్, హౌస్ కీపింగ్, అన్ని వసతి గదుల సానిటేషన్ మెయింటెనెన్స్‌కు బదిలీ చేశారు. సూపరింటెండెంట్ అశోక్‌ను నిత్యాన్నదాన సత్రానికి, పార్కింగ్ సానిటేషన్‌కు బదిలీ చేశారు. మరో సూపరింటెండెంట్ సంతోష్‌ను అకౌంట్, సెంట్రల్ గోదాం సెక్షన్‌కు బదిలీ చేయగా, తొమ్మిది మంది సీనియర్ అసిస్టెంట్‌లను, ఇద్దరు జూనియర్ అసిస్టెంట్‌లను, ఐదుగురు రికార్డు అసిస్టెంట్‌లను ఒక పరిచారికతో కలిపి మొత్తం 20 మంది ఉద్యోగులను అంతర్గత బదిలీలు చేసినట్లు ఈవో వినోద్‌రెడ్డి తెలిపారు.

కొడుకులు పట్టించుకోవడం లేదు

న్యాయం చేయాలంటూ పోలీసులను ఆశ్రయించిన వృద్ధురాలు


నరసవ్వ

తిమ్మాపూర్, ఆగస్టు 26: తనను కొడుకులు పట్టించుకోవడం లేదంటూ ఓ వృద్ధురాలు పోలీసులను ఆశ్రయించింది. వివరాల్లోకి వెళితే.. కరీంనగర్ కార్పొరేషన్ పరిధిలోని 8వ డివిజన్ అలుగునూర్‌కి చెందిన నరసవ్వకు నలుగురు కుమారులు, ముగ్గురు కూతుళ్ల సంతానం. భర్త, ఓ కుమారుడు, ఓ కూతురు మరణించారు. భర్త చనిపోయిన తరువాత నరసవ్వ ముగ్గురు కుమారులు అంజయ్య, లక్ష్మణ్, రవి వద్ద రెండు నెలల చొప్పున ఉంటోంది. అయితే కొంత కాలం తరువాత వారి మధ్యలో బేదాభిప్రాయాలు రావడంతో ఎవరు కూడా తల్లిని చేరదీసేందుకు ముందుకు రాకపోవడంతో ప్రస్తుతం నరసవ్వ తన కూతురు వద్ద ఉంటోంది.

తనను కుమారులు చేరదీయడం లేదని ఆదివారం సాయంత్రం ఎల్ఎండీ పోలీస్ స్టేషన్‌కు వెళ్లింది. ఎల్ఎండీ ఎస్సై చేరాలుకు తన గోడు వెళ్లబోసుకుంది. న్యాయం చేయాలని వేడుకుంది. ఎస్సై చేరాలు సోమవారం అలుగునూర్‌లోని వృద్ధురాలు వద్దకు చేరుకొని వివరాలు సేకరించారు. కుమారులతో మాట్లాడి నచ్చ చెప్పే ప్రయత్నం చేశారు. కుమారులు అందుబాటులో లేకపోవడంతో తిరిగి మంగళవారం మాట్లాడనున్నట్లు తెలిపారు. వృద్ధురాలికి న్యాయం చేసేందుకు ప్రయత్నిస్తామని లేకుంటే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఎస్సై చేరాలు తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న మహిళాశిశు వికలాంగుల, వృద్ధుల సంక్షేమ శాఖ సూపరింటెండెంట్ శ్రీనివాస్, ఎఫ్ఆర్ఓ రఫీయొద్దీన్ అలుగునూర్‌లోని నరసవ్వ ఇంటి వద్దకు వెళ్లి వివరాలు సేకరించారు. ప్రభుత్వం అందిస్తున్న పింఛన్ నరసవ్వకు అందుతుందని, వాటితోనే మందులను కొనుగోలు చేసుకుంటున్నట్లు నరసవ్వ తెలిపింది.

ధర్మపురి క్షేత్రంలో శ్రావణ సందడి

ధర్మపురి, ఆగస్టు 26: శ్రావణ మాసం పురస్కరించుకుని ధర్మపురి క్షేత్రంలో భక్త జన సందడి నెలకొంది. శ్రావణ మాసం నాలుగవ సోమవారం శివనామస్మరణలు చేసిన భక్తులతో క్షేత్రంలోని శివాలయాలు కిటకిటలాడాయి. సుదూర ప్రాంతాల నుంచి తరలి వచ్చిన భక్తులు పవిత్ర గోదావరి నదిలో స్నానాలు ఆచరించి అనంతరం ఆలయాలకు చేరుకుని స్వామి వారిని దర్శించుకున్నారు. భక్తులు శివుడికి జలాభిషేకం, బిల్వార్చన జరిపి అత్యంత భక్తి శ్రద్ధలతో పూజించారు. అక్కపెల్లి రాజ రాజేశ్వరునికి అన్న పూజ చేయించారు. సాయంత్రం రామలింగేశ్వర స్వామి వారల సేవ పురవీధుల గుండా నంది వాహనంపై ఊరేగింపు జరిపారు. దేవాలయాల్లో ఆలయ వేద పండితులు పాలెపు ప్రవీణ్‌శర్మ, బూస ప్రవీణ్‌కుమార్ ఆధ్వర్యంలో అర్చకులు స్వామి వారలకు మహాన్యాసపూర్వక రుద్రాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో సంకటాల శ్రీనివాస్, డీసీఎం ఎస్ చైర్మన్ ఎల్లాల శ్రీకాంత్‌రెడ్డి, మున్సిపల్ వైస్‌చైర్మన్ ఇందారపు రామయ్య, కౌన్సిలర్ జక్కు పద్మ-రవీందర్, సూపరింటెండెంట్ ద్యావళ్ల కిరణ్‌కుమార్, సీనియర్ అసిస్టెంట్ అలువాల శ్రీనివాస్ పాల్గొన్నారు.

భక్తులతో కిట కిటలాడిన శివాలయాలు


రామలింగేశ్వర స్వామి వారల సేవను ఊరేగింపు

కోటిలింగాలలో భక్తుల పూజలు

వెల్గటూర్: మండలంలోని ప్రసిద్ధ శైవ క్షేత్రం కోటిలింగాల పార్వతీ కోటేశ్వర స్వామి ఆలయంలో శ్రావణ సోమవారం సందర్భంగా స్వామి వారికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. గోదావరి నదిలో పుణ్య స్నానాలు ఆచరించిన భక్తులు పుష్కర ఘాట్లపై ఇసుకతో శివ లింగాలను చేసి పూజలు చేశారు. అనంతరం పార్వతీ కోటేశ్వర స్వామి ఆలయంలో స్వామిని దర్శించుకున్నారు. అనంతరం గర్భ గుడిలోని సైకత లింగాన్ని దర్శనం చేసుకున్నారు. ఆలయ ప్రాంగణం శివనామస్మరణతో మారుమోగింది. అర్చకులు భక్తులకు తీర్థ ప్రసాదాలు అందజేసి ఆశీర్వచనం ఇచ్చారు.


జడ్జి నారాయణను ఆశీర్వదిస్తున్న అర్చకులు

స్వామివారిని దర్శించుకున్న జిల్లా జడ్జి

కోటిలింగాల శ్రీ పార్వతీ కోటేశ్వర స్వామిని సోమవారం జిల్లా జడ్జి నారాయణ దర్శించుకున్నారు. స్వామి వారికి అర్చనలు అభిషేకాలు తదితర ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆలయ ఈవో కాంతారెడ్డి అర్చకులు నాగరాజు శర్మ, సంజీవ్ శర్మ, అన్వేష్ శర్మలు జడ్జికి శాలువా కప్పి సత్కరించారు. అర్చకులు ఆయనకు స్వామి ప్రసాదం అందజేసి ఆశీర్వచనాలు అందజేశారు.

పిల్లల ఆసుపత్రిలో వికటించిన ఇంజెక్షన్

బాలుడికి తీవ్ర అస్వస్థత

కోల్‌సిటీ, ఆగస్టు 26: గోదావరిఖని లక్ష్మీనగర్‌లోని ఒక ప్రైవేట్ పిల్లల ఆసుపత్రిలో బాలుడికి ఇంజెక్షన్ వికటించింది. మంచిర్యాల జిల్లాకు చెందిన ఓ బాలుడిని 15 రోజుల క్రితం లక్ష్మీనగర్‌లోని ఆసుపత్రికి తీసుకురాగా పిల్లల వైద్య నిపుణుడు పరీక్షించి ఇంజెక్షన్ ఇచ్చినట్టు బాధితులు పేర్కొన్నారు. ఇంటికి తీసుకెళ్లే సరికి ఒళ్లంతా పొక్కులు రావడంతో హుటాహుటిన కరీంనగర్‌కు తరలించి అక్కడ పరిస్థితి మెరుగు పడకపోవడంతో హైదరాబాద్‌లోని ఒక ప్రైవేట్ కార్పొరేట్ ఆసుపత్రిలో చికిత్స చేయించామన్నారు. రూ.3లక్షలకుపైగా వ్యయం అయినట్టు బాధితులు శనివారం పేర్కొన్నారు. సంబంధిత ఆసుపత్రి నిర్వాహకులు రూ.50వేలు పంపించి మళ్లీ స్పందించడం లేదన్నారు. ఈ ఘటన పట్టణంలో చర్చనీయాంశం అయ్యింది.

అన్నపై కత్తితో దాడి

వేములవాడ రూరల్, ఆగస్టు 26 : అన్నపై తమ్ముడు కత్తితో దాడి చేసిన సంఘటన వేములవాడ రూరల్ మండలంలో చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం మండలంలోని నమిలిగుండుపల్లికి చెందిన చెరుకు మహేందర్ రెడ్డికి అతడి తమ్ముడు చెరుకు శ్రీకాంత్‌రెడ్డికి సోమవారం డబ్బుల విషయంలో మాటామాట పెరిగి గొడవ జరిగింది. గొడవలో శ్రీకాంత్ అన్నపై కత్తితో దాడి చేశాడు. దాడిలో మహేందర్ రెడ్డికి స్వల్పంగా గాయాలయ్యాయి. గమనించిన కుటుంబ సభ్యులు మహేందర్‌రెడ్డిని ఆసుపత్రికి తరలించారు. కేసు దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.

జ్వరంతో వృద్ధుడి మృతి

కోనరావుపేట, ఆగస్టు 26: మండలంలోని మామిడిపల్లికి చెందిన మారు లక్ష్మారెడ్డి (75) సోమవారం జ్వరంతో మృతి చెందాడు. మామిడిపల్లికి చెందిన లక్ష్మారెడ్డి వద్ధాప్యంతో ఇంట్లోనే ఉంటున్నాడు. ఐదు రోజులుగా జ్వరంతో బాధపడుతున్నాడు. కుటుంబసభ్యులు ఇంట్లోనే మందులు అందిస్తున్నారు. సోమవారం జ్వరం ఎక్కువవడంతో పరిస్థితి విషమించి మరణించాడు. లక్ష్మారెడ్డి కొద్దిరోజులుగా ఫిట్స్‌తో కూడా బాధపడుతున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు. లక్ష్మారెడ్డికి భార్య జనవ్వ, ఇద్దరు కుమారులు ఉన్నారు.

డీజే సీజ్.. కేసు నమోదు

తంగళ్లపల్లి ఆగస్టు 26: అనుమతి లేకుండా డీజేను నడుపుతున్న వ్యక్తులపై కేసు నమోదు చేసినట్లు, డీజేను సీజ్ చేసినట్లు ఎస్సై సుధాకర్ తెలిపారు. మండలంలోని అంకిరెడ్డిపల్లి గ్రామంలో ఆదివారం రాత్రి అనుమతి లేకుండా డీజే నడుపుతున్నారనే సమాచారం మేరకు దాడు లు నిర్వహించామని పేర్కొన్నారు. డీజే యజమాని దీరుపాల సతీష్, మరో ముగ్గురిపై కేసు నమోదు చేశామని తెలిపారు.

ఇసుక ట్రాక్టర్ల పట్టివేత

ముస్తాబాద్, ఆగస్టు 26: ముస్తాబాద్ మండలం అవునూర్ గ్రామంలోని మూలవాగు నుంచి అక్రమంగా ఇసుకను తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను సోమవారం ఉదయం పట్టుకున్నట్లు పోలీసులు తెలిపారు. ఇసుకను అక్రమంగా తరలిస్తున్న రెండు ట్రాక్టర్లను మోయినికుంట వద్ద పట్టుకున్నామని, ఇసుకను తరలిస్తున్న పులి రాకేష్, ప్రశాంత్, బోరివెల్లి భాస్కర్, ఈర్ల నరేష్‌ను అదుపులోకి తీసుకొని రెండు ట్రాక్టర్లను సీజ్ చేశామని పేర్కొన్నారు.

పురుగుల మందు తాగి యువకుడి ఆత్మహత్య

ఇల్లందకుంట, ఆగస్టు 26: మండలంలోని చిన్నకోమటిపల్లె గ్రామానికి చెందిన మూడెడ్ల సురేష్ (21) అనే యువకుడు పురుగుల మందు తాగి ఆత్మహత్యకు పాల్పడ్డాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. సురేష్ కొంతకాలంగా మద్యానికి బానిసయ్యాడు. ఈ నెల 18న ఇంట్లో ఎవరూ లేని సమయంలో పురుగుల మందు తాగి తండ్రికి ఫోన్ చేసి చెప్పాడు. వెంటనే అతనిని జమ్మి కుంటలోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో ప్రథమ చికిత్స అనంతరం వరంగల్‌లోని ఓ ప్రైవేట్ ఆస్పత్రిలో చేర్పించి అందించారు. పరిస్థితి విషమించడంతో ఆదివారం సాయంత్రం మెరుగైన చికిత్స కోసం హైద్రాబాద్‌కు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందాడు. మృతుడి తండ్రి రవి ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ రాజకుమార్ తెలిపారు.


సురేష్ (ఫైల్)

కడుపునొప్పి భరించలేక విద్యార్థి..

వీణవంక, ఆగస్టు 26: కడుపునొప్పి భరించలేక పురుగుల మందు తాగి ఓ యువకుడు ఆత్మహత్య చేసుకున్నాడు. మండలంలోని ఘన్ముక్ల గ్రామానికి చెందిన కాగిత సందీప్ (20) తెలంగాణ ఆదర్శ పాఠశాలలో ఇంటర్ రెండో సంవత్సరం చదువుతున్నాడు. కొంత కాలంగా మానసిక స్థితి సరిగా లేకపోవడంతో పాటు తరచూ కడుపు నొప్పితో బాధపడుతూ కళాశాలకు వెళ్లడం లేదు. కడుపు నొప్పి భరించలేక ఆదివారం గడ్డి మందు తాగి ఆత్మహత్యాయత్నం చేయడంతో జమ్మికుంటలో ప్రైవేటు ఆసుపత్రికి తరలించారు. చికిత్స పొందుతూ సోమవారం మృతి చెందినట్లు కుటుంబీకులు తెలిపారు. మృతుడి తండ్రి సంపత్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ తోట తిరుపతి తెలిపారు.


సందీప్ మృతదేహం

పోగొట్టుకున్న సెల్‌ఫోన్ అందజేత

కమాన్‌పూర్, ఆగస్టు 26: మండలంలోని గుండారం గ్రామానికి చెందిన గాదె బాలయ్య తను పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ను ఎస్ఐ కొట్టె ప్రసాద్ సోమవారం అందజేశారు. 2023 డిసెంబరు 10న కమాన్‌పూర్ నుంచి నాగారం గ్రామానికి ద్విచక్ర వాహనంపై వెళ్తుండగా సెల్‌ఫోన్ పడిపోయింది. దీంతో మీ సేవ ద్వారా పోలీసులకు ఫిర్యాదు చేశారు. పోలీసులు ప్రత్యేక యాప్ ద్వారా సెల్‌ఫోన్ ఆచూకీ కోసం అన్వేషించారు. ఇటీవల రాజస్థాన్‌లో సెల్ ఆచూకీ లభించింది. సెల్ లోకేషన్ ఆధారంగా ఫోన్‌ను ఉపయోగించిన వ్యక్తికి పోలీసులు నోటీసులు జారీ చేశారు. ఈ క్రమంలో సదరు సెల్‌ఫోన్‌ను కలిగిన వ్యక్తి కమాన్‌పూర్ పోలీసులకు సెల్‌ఫోన్‌ను పంపించారు. తొమ్మిది నెలల అనంతరం తన సెల్‌ఫోన్‌ను కనిపెట్టి అందజేసిన ఎస్ఐ, కానిస్టేబుల్ కొత్తపల్లి బాలకృష్ణకు బాలయ్య కృతజ్ఞతలు తెలిపారు.

శంకరపట్నం: సిరిసిల్లకు చెందిన ప్రముఖ కళాకారుడు ఆకునూరి దేవయ్య తన రూ. 80వేల విలువ గల స్మార్ట్‌ఫోన్ కేశవపట్నంలో పోయిందని పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు చేశారు. కేశవపట్నం ఎస్సై రవి దర్యాప్తులో సీసీ టీవీ పరిశీలనలో మొబైల్‌ని కనుక్కొని తిరిగి ఫిర్యాదుదారుడికి అప్పగించారు. ఫిర్యాదుదారుడు ఆకునూర్ దేవయ్య కేశవపట్నం ఎస్ఐకి కృతజ్ఞతలు తెలిపారు.

రోడ్డు ప్రమాదంలో ఒకరికి గాయాలు

ఎల్లారెడ్డిపేట, ఆగస్టు 26:మండలంలోని రాచర్ల గొల్లపల్లి బస్టాండ్ ప్రాంతంలో కామారెడ్డి సిరిసిల్ల ప్రధాన రహదారిపై సోమవారం ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఒకరికి గాయాలయ్యాయి. మండలంలోని పదర గ్రామానికి చెందిన వ్యక్తి గండికోట శ్రీనివాస్ తన బైక్ పై గొల్లపల్లి నుంచి ఎల్లారెడ్డిపేట వైపు వస్తున్నాడు. ఈ క్రమంలో వాహనం అదుపుతప్పి పడిపోవడంతో శ్రీనివాస్‌కు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు మండల కేంద్రంలోని ఆసుపత్రికి తరలించారు.

ఉరివేసుకుని యువతి ఆత్మహత్య

జూలపల్లి, ఆగస్టు 26. మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన దేవరాని సంకీర్తన (23) ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నది. ఎస్ఐ శ్రీధర్ తెలిపిన వివరాల ప్రకారం.. దేవరాని సంకీర్తన తల్లి సత్తమ్మ కొద్ది నెలల కితం మృతిచెందినది. తల్లి మృతిని తట్టుకోలేని సంకీర్తన తీవ్ర మనస్తాపానికి గురైనది. తన తల్లి లేకుండా బతుకలేనని తరచుగా కుటుంబ సభ్యులకు తెలిపేది. ఈ క్రమంలో జీవితంపై విరక్తి చెంది సోమవారం ఇంట్లో ఎవరులేని సమయంలో ఉరివేసుకుని సంకీర్తన మృతి చెందింది. సంకీర్తన మృతిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ శ్రీధర్ తెలిపారు.

ఓబీసీ మోర్చా రాష్ట్ర కమిటీ సభ్యుడిగా సంపత్

జూలపల్లి, ఆగస్టు 26. మండలంలోని పెద్దాపూర్ గ్రామానికి చెందిన బొజ్జ సంపత్‌ను బీజేపీ ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా నియమిస్తూ ఆశాఖ రాష్ట్ర అధ్యక్షులు గందమల్ల ఆనంద్‌గౌడ్ ఉత్తర్వులు జారీ చేశారు. ఈసందర్భంగా బొజ్జ సంపత్ మాట్లాడుతూ తన నియామకానికి సహకరించిన పార్టీ పెద్దలందరికీ కృతజ్ఞతలు తెలిపాడు. మండలంలో పార్టీ నిర్మాణం కోసం తన వంతు కృషి చేస్తానన్నాడు.

పీఆర్‌టీయూటీఎస్ కార్యవర్గం ఎన్నిక

కమాన్‌పూర్, ఆగస్టు 26 : మండలంలోని సిద్దిపల్లి గ్రామంలోని ప్రభుత్వ పాఠశాలలో సోమవారం పీఆర్‌టీయూ టీఎస్ నూతన కార్యవర్గ ఎన్నిక జిల్లా అధ్యక్షుడు కర్రు సురేష్ ఆధ్వర్యంలో జరిగింది. అధ్యక్షుడిగా గళిగంటి రమేష్, ప్రధాన కార్యదర్శిగా వేగోళం సత్యనారాయణ, అసోసియేట్ ప్రెసిడెంట్‌గా శ్రీనివాస్, మహిళా వైస్ ప్రెసిడెంట్‌గా ఉమా మహేశ్వరి, కార్యదర్శిగా మల్లేషలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షుడు మేరుగు రాజమౌళి, రాష్ట్ర ఉపాధ్యక్షులు నాంపల్లి రాజ్‌కుమార్, సూదిరెడ్డి శ్రీధర్, రాష్ట్ర కార్యదర్శి మొగురం సుధాకర్ తదితరులు ఉన్నారు.

గాంధీచౌక్ గణేష్ ఉత్సవ కమిటీ ఏర్పాటు

మంథని, ఆగస్టు 26: స్థానిక గాంధీచౌక్ ఉత్సవ సమితి నిర్వహణ కమిటీ అధ్యక్షుడిగా కొమురోజు చంద్రమోహన్, ప్రధాన కార్యదర్శిగా పెండ్యాల రామ్‌కుమార్‌లు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. సోమవారం జరిగిన సమావేశంలో ఉపాధ్యక్షుడిగా వొల్లాల వెంకటేశ్వర్లు, రేపాల ఉమాదేవీ, కార్యదర్శులుగా బండారి రాజేశం, ఒల్లాల అశోక్, ఆర్థిక కార్యదర్శిగా సిరిపురం రమేష్, సభ్యులుగా కొమురోజు వేణు, గుడిమల్ల కుమార్, కొమురోజు మధూకర్, మాడిశెట్టి సురేందర్, వొడ్నాల సహేందర్, రేపాల రమేష్, కొమురోజు సుమన్ గౌరవ సలహాదారులుగా వొడ్నాల శ్రీనివాస్, వీకే. రవి, కొమురోజు శ్రీనివాస్, కొమురోజు మారుతి, కజ్జం శంకర్‌లు ఎన్నికయ్యారు.

విడతల వారీగా అభివృద్ధి పనులు: ఎమ్మెల్యే


సీసీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే విజయరమణారావు

ఓదెల, ఆగస్టు 26: పెద్దపల్లి నియోజకవర్గంలో విడతల వారీగా గ్రామీణాభివృద్ధి పనులు చేపట్టనున్నట్లు ఎమ్మెల్యే చింతకుంట విజయరమణారావు తెలిపారు. మండలంలోని కనగర్తిలో రూ.5 లక్షల నిధుల వ్యయంతో నిర్వహించనున్న కేశవనగర్ సీసీ రోడ్డు నిర్మాణానికి సోమవారం ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ మండలంలో సీసీ రోడ్లు నిర్మాణం పూర్తి చేయనున్నట్లు తెలిపారు. రేషన్ కార్డులు లేని రైతులకు రాష్ట్ర వ్యాప్తంగా రుణమాఫీ చేయనున్నట్లు తెలిపారు. ఈ మేరకు త్వరలోనే నివేదికను సమర్పించనున్నట్లు తెలిపారు. ఈ విషయంలో గ్రామాల్లో ఎవరికి కూడ అనుమానాలు అవసరం లేదన్నారు. గతంలో బీఆర్ఎస్ ప్రభుత్వం 10 ఏళ్ల అధికారంలో ఉండి ఎప్పుడు కూడ ఏకకాలంలో రుణమాఫీ చేయలేదన్నారు. గ్రామాల్లో ఎవరికి కూడ ఆటంకాలు లేకుండా రాజకీయాలకు అతీతంగా అభివృద్ధి చేపట్టనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో సింగిల్‌విండో ఛైర్మన్ ఆళ్ల సుమన్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ చొప్పరి రాజయ్య, సదానందం, కనిరెడ్డి మహేందర్‌రెడ్డి, పరుపాటి రమణారెడ్డి, మాజీ సర్పంచ్ ఫుప్పాల శంకర్, సదయ్య, కాంగ్రెస్ నాయకులు భైరి రవిందర్ గౌడ్, తాళ్లపల్లి శ్రీనివాస్, కిషోర్, తాళ్లపల్లి సదయ్య పాల్గొన్నారు.

'కార్మికుల పక్షాన పోరాడిన బాణయ్య'

కళ్యాణ్‌నగర్, ఆగస్టు 26: కార్మికుల పక్షాన పోరాడిన తెలంగాణ సాయుధ రైతాంగ పోరాట యోధుడు మాదాసి బాణయ్య అని సీపీఐ మున్సిపల్ సహాయ కార్యదర్శి మద్దెల దినేష్ అన్నారు. మాదాసి బాణయ్య 7వ వర్ధంతి సందర్భంగా ఆయన సతీమణి రాజమ్మ తబితా ఆశ్రమం నిర్వాహకులకు రూ.5వేల ఆర్థిక సహాయాన్ని సోమవారం అందజేశారు. ఈ సందర్భంగా దినేష్ మాట్లాడుతూ బాణయ్య పేద పక్షాన, కార్మికుల పక్షాన నిలబడి దొరతనానికి వ్యతిరేకంగా పోరాడిన యోధుడన్నారు. ఈ కార్యక్రమంలో అక్షర ఫౌండేషన్ నిర్వాహకులు బాలసాని కొమురయ్య, పెద్దపల్లి శ్రీనివాస్, వాసు, జేవీ రాజు, మాదాసి రోహిత్, రోహణ్, ఆశ్రమ నిర్వాహకులు వీరేంద్ర నాయక్ పాల్గొన్నారు.

పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలి

పాలకుర్తి, ఆగస్టు 26: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పుట్నూర్ పీఎస్ ప్రధాన వైద్యుడు సాయి సూర్య సూచించారు. మండలంలో పలువురు వైరల్ ఫీవర్‌తో బాధపడుతున్నట్లు తమకు సమాచారం వచ్చిందని అతి త్వరలో కుక్కలగూడూర్ గ్రామంతో పాటు మరికొన్ని గ్రామాల్లో వైద్య శిబిరాలను నిర్వహిస్తామన్నారు. ప్రతి వ్యక్తి వ్యక్తిగత పరిశుభ్రత పాటించాలని సూచించారు. పరిశుభ్రమైన ఆహారం, పండ్లు, కూరగాయాలు, పరిశుభ్రమైన నీరు తీసుకోవాలన్నారు. ఇంటి కిటికీలకు మెస్ డోర్లు వాడాలని దీనితో దోమలు ఇంటిలోకి రావని తెలిపారు. శరీరం నిండుగా ఉండే దుస్తులను ధరించాలని సూచించారు. కొందరు చికెన్ గున్యా అని ప్రచారం చేయడంలో వాస్తవం లేదన్నారు. రెండు లేదా మూడు రోజులు వైరల్ ఫీవర్ రావడంతో శరీరంలో నొప్పులు రావడం సహజమని అనవసరంగా ఆందోళన చెంది ప్రయివేటు ఆసుపత్రులకు వెళ్లి ఆర్థికంగా ఎవరు నష్టపోవద్దని సూచించారు. పుట్నూర్ పీఎస్‌లో అన్ని రకాల రక్త పరీక్షలు నిర్వహిస్తున్నామని, అన్ని రకాల వ్యాధులకు మందులు సైతం అందుబాటులో ఉంచామని తెలిపారు. పీఎస్ సిబ్బంది సైతం నిత్యం గ్రామాల్లో పర్యటిస్తు వివరాలను సేకరిస్తున్నారని సాయి సూర్య తెలిపారు.

రామగుండం సీపీకి తారా ఆర్ట్స్ సత్కారం


సీపీ శ్రీనివాస్‌ను సత్కరిస్తున్న తారా ఆర్ట్ అకాడమీ సభ్యులు

కోల్‌సిటీటౌన్, ఆగస్టు 26: రామగుండం పోలీస్ కమిషనర్ ఎం శ్రీనివాస్‌ను తారా ఆర్ట్స్ అకాడమీ ఘనంగా సత్కరించింది. సోమవారం స్థానిక కమిషనరేట్ కార్యాలయంలోని ఆయన ఛాంబర్‌లో తారా ఆర్ట్స్ అకాడమీ వ్యవస్థాపక అధ్యక్షుడు సంకె రాజేష్, కళోత్సవాల నిర్వహణ కమిటీ సభ్యులు మేకల శ్రీధర్‌యాదవ్, కె స్వామి, మేజిక్ రాజా, చంద్రపాల్, గోలివాడ ప్రసన్న, ఏఆర్ ఏసీపీ ప్రతాప్, సీఐ ఎస్ మల్లేశం సీపీని కలిశారు. జాతీయస్థాయి కళోత్సవాలు నల్లవజ్రం పురస్కార ప్రదానోత్సవానికి సహకరించినందుకు సీపీ శ్రీనివాస్‌కు కృతజ్ఞతలు తెలిపి శాలువాతో సన్మానించి జ్ఞాపికను అందజేశారు. త్వరలో సంస్థ ఆధ్వర్యంలో లక్షద్వీప్‌లో నిర్వహించబోయే భారత్ నృత్యోత్సవ్‌కు సీపీని అతిథిగా ఆహ్వానించారు.

డయాలసిస్ రోగికి ఆర్థిక సహాయం

కోల్‌సిటీటౌన్, ఆగస్టు 26: గోదావరిఖనికి చెందిన నిరుపేద డయాలసిస్ పేషెంట్ స్రవంతికి నిజామాబాద్ జిల్లా వాసి అంపల్లి దిలీప్ జన్మదినం సందర్భంగా రూ.5వేలు ఆర్థిక సహాయం అందించారు. సోమవారం నీడ స్వచ్ఛంద సంస్థ అధ్యక్షుడు పల్లెర్ల రమేష్ చేతుల మీదుగా స్రవంతికి అందజేశారు. స్రవంతి కిడ్నీ మార్పిడికి దాతలు ముందుకు వచ్చి కాపాడాలని నీడ అధ్యక్షుడు రమేష్ కోరారు.

'చలో ఢిల్లీ'ని విజయవంతం చేయండి

సుల్తానాబాద్, ఆగస్టు 26: ఎస్ఎస్‌బీఎం మహాసేన జాతీయ అధ్యక్షుడు పిలుపు మేరకు ఎస్సీ, ఎస్టీ, బీసీ మైనారిటీ వర్గాల వారిని విడదీయవద్దని ఇచ్చిన చలో ఢిల్లీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని సుల్తానాబాద్ మండల అధ్యక్షుడు కలువల జగన్ కోరారు. సోమవారం సుల్తానాబాద్ పట్టణంలో చలో ఢిల్లీ కార్యక్రమ పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జగన్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ వెంటనే కుల గణన చేపట్టాలన్నారు. మంగళవారం జంతర్ మంతర్ వద్ద ఆందోళన చేపట్టనున్నారని వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షులు కొమ్మగల్ల బాబు, నిట్టూరి ఓదెలు, ప్రవీణ్, తాళ్లపల్లి మల్లేష్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

కృష్ణం వందే జగద్గురుమ్

- జిల్లాలో ఘనంగా కృష్ణాష్టమి వేడుకలు
- మురళీకృష్ణ ఆలయంలో ప్రత్యేక పూజలు
- ఆకట్టుకున్న చిన్నారుల వేషధారణలు
- ఉత్సాహంగా ఉట్టి కొట్టే కార్యక్రమాలు


జన్మాష్టమి కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్, నాయకులు


కల్యాణ్‌నగర్‌లో..


మార్కండేయకాలనీలో విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో

కళ్యాణ్‌నగర్, ఆగస్టు 26: శ్రీకృష్ణ జన్మాష్టమి వేడుకలు సోమవారం జిల్లా వ్యాప్తంగా ఘనంగా జరిగాయి. గోదావరిఖనిలోని స్థానిక ప్రధాన చౌరస్తాలో యాదవ సంఘం ఆధ్వర్యంలో జరిగిన వేడుకల్లో భారీ శ్రీకృష్ణుని చిత్రపటాన్ని ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమానికి ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మనాలి దంపతులు హాజరయ్యారు. ప్రజలకు శ్రీకృష్ణ జన్మాష్టమి శుభాకాంక్షలు తెలియజేస్తూ భగవద్గీత పుస్తకాలను అందజేశారు. అనంతరం మక్కాన్‌సింగ్ తన భుజాలపై బాలుడిని ఎత్తుకుని ఉట్టి కొట్టించారు. కార్యక్రమంలో కార్పొరేటర్లు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు ప్రజలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

కోల్‌సిటీటౌన్: గోదావరిఖనిలోని మార్కండేయకాలనీలో గల మురళీకృష్ణ ఆలయంలో తెల్లవారు జాము నుంచే ప్రత్యేక పూజలు నిర్వహించారు. భక్తులు అధికసంఖ్యలో హాజరై దర్శించుకున్నారు. దీంతో ఆలయం భక్తులతో కిటకిటలాడింది. అనంతరం ఆలయ కమిటీ ఆధ్వర్యంలో అన్నదానం నిర్వహించారు. అలాగే ఆలయం ముందు ఉట్టికొట్టే కార్యక్రమం జరిగింది. స్థానిక సరస్వతి శిశుమందిర్, కృష్ణానగర్ మాతృమందిర్‌లో జరిగిన కృష్ణాష్టమి వేడుకలకు బీజేపీ రామగుండం నియోజకవర్గ ఇన్‌చార్జీ కందుల సంధ్యారాణి హాజరై జ్యోతిప్రజ్వలన చేశారు. అనంతరం చిన్నారుల శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో ఉట్టికొట్టే కార్యక్రమం, సాంస్కృతిక నృత్య కార్యక్రమాలు అలరించాయి. విశ్వహిందూ పరిషత్ ఆధ్వర్యంలో స్థానిక మార్కండేయకాలనీలోని కార్యాలయంలో ఖని ప్రకండ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా వీహెచ్‌పీ ప్రాంత కార్యదర్శి డాక్టర్ పరాయితం లక్ష్మీనారాయణ మాట్లాడారు. ఈ సందర్భంగా చిన్నారుల శ్రీకృష్ణ, గోపికల వేషధారణలతో ఉట్టికొట్టే కార్యక్రమాలు అలరించాయి. స్థానిక రమేష్‌నగర్‌లోని ఉషోదయ హైస్కూల్‌లో విద్యార్థులు కృష్ణుడు, గోపిక వేషధారణల పోటీలు నిర్వహించారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ కొత్త శ్రీనివాస్‌రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. వాసవ్య విద్యాలయంలో జరిగిన వేడుకల్లో పాఠశాల డైరెక్టర్ విక్రమ్‌వర్మ, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక మార్కండేయకాలనీలోని కృష్ణవేణి వికాస్ జూనియర్ కళాశాలలో ఛైర్మన్, డైరెక్టర్ నాగండ్ల జమున, రవికుమార్ జ్యోతిప్రజ్వలన చేసి ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ వెంకన్న, అకాడమిక్ ప్రిన్సిపల్ తిరుపతిరెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు. స్థానిక కళ్యాణ్‌నగర్‌లోని ఆపిల్ కిడ్స్ స్కూల్‌లో జరిగిన వేడుకలకు రామగుండం ఎమ్మెల్యే సతీమణి మనాలిఠాకూర్ హాజరయ్యారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గాలిసునీత పాల్గొన్నారు.

పెద్దపల్లి రూరల్: మండలంలోని పెద్దకల్వల గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో కృష్ణాష్టమి వేడుకలు నిర్వహించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఓదెల మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్, మారం తిరుపతి యాదవ్ హాజరు కాగా కృష్ణుని విగ్రహం వద్ద ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభించారు. కార్యక్రమంలో యాదవ సంఘం నాయకులు సలేంద్ర రాములు యాదవ్, పోల్ రాజ్, నర్ల అంజయ్య, పర్స శంకరయ్య, కోట కొమురయ్య, రాములు , సమ్మయ్య, లక్ష్మయ్య, సాగర్, కారెంగల అజయ్, నంబయ్య పాల్గొన్నారు. పెద్దబొంకూరులో మిట్టపల్లి శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ఏర్పాటు చేయగా చిన్నారులు కృష్ణుడు, గోపిక వేషధారణలతో ఉట్టి కొట్టారు. కార్యక్రమంలో సీపెల్లి శ్రీనివాస్ చారి, కలవేన రవి, కల్వల తిరుపతిగౌడ్, కలవేన అజయ్, తోటపల్లి గణేష్ పాల్గొన్నారు.

మంథని: స్థానిక గోపి జనవల్లభ ఆలయంలో రాధాకృష్ణుల విగ్రహాలను ప్రత్యేకంగా, లక్ష్మీనారాయణస్వామి ఆలయంలో స్వామి వారిని ప్రత్యేకంగా అలంకరించారు. ప్రత్యేక అర్చనలు, అభిషేకాలు వేద పండితులు, భక్తులు నిర్వహించారు. ప్రత్యేక భజన కార్యక్రమాలు చేశారు. సరస్వతి శిశుమందిర్‌లో, వివిధ పాఠశాలల్లో విద్యార్థులు రాధాకృష్ణుల వేషధారణలో చేపట్టిన సాంస్కృతిక, ఉట్టి కొట్టె కార్యక్రమాలు అందరిని అలరించాయి. స్థానిక శ్రీసరస్వతి శిశుమందిర్ పాఠశాలలో అభివృద్ధి పనుల కోసం స్థానిక కూరగాయల వ్యాపారి కొత్త సత్యనారాయణ 50 వేల రూపాయల విరాళాన్ని అందజేశారు.

ముత్తారం: మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో విద్యార్థినిలు కృష్ణుడు, గోపికల అలంకరణతో వేడుకలు జరుపుకున్నారు. కార్యక్రమంలో భాగంగా గోపిక కృష్ణ వేషధారణలో ఉన్న పిల్లలు ఆటపాటలతో అలరించారు. కోలాటాలు ఆడి, ఉట్టి కొట్టారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ కమలతో పాటు సంజీవరాణి, సునీత, సుమలత టీచర్స్, నాన్ టీచింగ్ సిబ్బంది పాల్గొన్నారు.

యైటింక్లయిన్‌కాలనీ: కాలనీలోని స్పందన, శ్రీవాణి పాఠశాలలో చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలో ఆడిపాడారు. ఉట్టికొట్టే కార్యక్రమాలను ఆనందోత్సాహాల మధ్య పాఠశాల యాజమాన్యాలు నిర్వహించాయి. కార్యక్రమాల్లో కరస్పాండెంట్లు ఓదేలు, లక్ష్మణ్‌కుమార్, ఉపాధ్యాయ బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

పాలకుర్తి: మండలంలోని కన్నాల, జీడినగర్, బసంత్‌నగర్ తదితర గ్రామాల్లో శ్రీకృష్ణ విగ్రహన్ని భక్తులు అత్యంత భక్తిశ్రద్ధలతో ఊరేగించారు. పుట్నూర్ గ్లోబల్ పాఠశాలలో చిన్నారులు కృష్ణ,గోపికల వేశధారణతో చేసిన నృత్యాలు పలువురిని ఆకట్టుకున్నాయి. పాఠశాల ప్రిన్స్‌పాల్ బుర్ర సత్యంగౌడ్, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు. అనంతరం విద్యార్థులు ఉత్సాహంగా ఉట్టి కొట్టారు.

ఎలిగేడు: మండలంలోని సుల్తాన్‌పూర్, ధూళికట్ట, ఎలిగేడు గ్రామాల్లో ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. పిల్లలను గోపిక, కృష్ణుల వేషధారణ చేయించి ఉట్టికొట్టే కార్యక్రమం చేపట్టారు. అనంతరం ఉట్టికొట్టిన విజేతలకు బహుమతులు ప్రదానం చేశారు. కర్యాక్రమంలో జడ్పీ మాజీ వైస్‌ఛైర్‌పర్సన్ మండిగ రేణుకరాజనర్సు, మాజీ ఎంపీపీ తానపర్తి స్రవంతిమోహన్ రావు, నాయకులు వెంకటేశ్వర్‌రావు, తాట్టిపల్లి రమేష్‌బాబు, బూర్ల వెంకటసత్యం, మాజీ సర్పంచ్, ఉపసర్పంచ్, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

సుల్తానాబాద్: పట్టణంలో పలు చోట్ల ఉట్టి కొట్టే వేడుకలు నిర్వహించారు. కార్యక్రమాల్లో పలువురు నాయకులు అధికారులు పాల్గొన్నారు. సుల్తానాబాద్ పట్టణంలోని పలు ఆలయాల్లో ప్రత్యేక పూజలు అభిషేకాలు నిర్వహించారు. మహిళలు తమ తమ నివాసాలలో తమ చిన్నారులకు శ్రీ కృష్ణుని, గోపికల వేషదారణలతో విశేషంగా ఆలంకరించారు. పలు కూడళ్లలో ఉట్టికొట్టే వేదికల వద్ద చిన్నారులు, యువత సందడి చేశారు.

జూలపల్లి: మండల కేంద్రంతో పలు గ్రామాల్లో శ్రీకృష్ణాజన్మాష్టమి వేడుకలను భక్తిశ్రద్ధలతో జరుపుకున్నారు. ఆయా గ్రామాల్లోని యాదవకుల సంఘం ఆధ్వర్యంలో ఉట్టి కొట్టే వేడుకలను నిర్వహించారు.

కమాన్‌పూర్: కృష్ణాష్టమి వేడుకలను పురస్కరించుకొని మండల కేంద్రంలోని ఆపిల్ కిడ్స్ పాఠశాలలో విద్యార్థినీ విద్యార్థులు గోపిక-కృష్ణుడి వేషాధారణలో వచ్చారు. పాఠశాలలో ఏర్పాటు చేసిన ఉట్టి కార్యక్రమ వేడుక ఆకట్టుకుంది. కార్యక్రమంలో కరస్పాండెంట్ చదువు వెంకట్‌రెడ్డి, ప్రిన్సిపాల్ రాజమణి, భూలక్ష్మి, గౌతమి,రజిత, ఉపాధ్యాయులు ఉన్నారు.

కాల్వశ్రీరాంపూర్: మండల కేంద్రంతో పాటు ఆయా గ్రామాల్లో కృష్ణాష్టమి వేడుకలను యాదవ సంఘం ఆధ్వర్యంలో నాయకులు ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా ఉట్టి కొట్టి గెలుపొందిన వారికి బహుమతులు అందించారు. అలాగే చిన్నారులు శ్రీకృష్ణుడు, గోపికల వేషధారణలతో ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో సింగిల్ విండో ఛైర్మన్ చదువు రామచంద్రారెడ్డి, మాజీ ఎంపీపీలు గోపగోని సారయ్యగౌడ్, నూనేటి సంపత్‌యాదవ్, మాజీ జెడ్‌పీటీసీలు వంగల తిరుపతిరెడ్డి, గంట రాములు, ఆయా గ్రామాల మాజీ సర్పంచులు, యాదవ సంఘం మండల అధ్యక్షులు గాజనవేన సదయ్య పాల్గొన్నారు.

రామగిరి: మండలంలోని కల్వచర్లలో గల కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు సాయిమందిరంలోని రామసాయి కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో పాఠశాల విద్యార్థినీ, విద్యార్థులు కృష్ణ-గోపిక వేషధారణలో ఆట-పాటలతో అలరించారు. అనంతరం ఉట్టికొట్టే కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమంలో కరస్పాండెంట్ చందుపట్ల తిరుపతిరెడ్డి, ప్రిన్సిపల్ బర్ల శ్రీనివాస్, డైరెక్టర్స్ శ్రీధర్‌బాబు, అనిల్‌కుమార్‌రెడ్డి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

● ప్రత్యేక పూజలు చేసిన ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్

కళ్యాణ్‌నగర్: రామగుండం ప్రజలను శ్రీ కృష్ణుడు చల్లగా చూడాలని మక్కాన్‌సింగ్ రాజ్‌ఠాకూర్, మనాలి దంపతులు వేడుకున్నారు. కృష్ణాష్టమి సందర్భంగా సోమవారం మల్లికార్జున్‌నగర్‌లోని యాదవ సంఘంలో జన్మాష్టమి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగా ప్రజలందరూ సుభిక్షంగా ఉండాలని ఆయన ఆకాంక్షించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ సీనియర్ నాయకులు కాల్వ లింగస్వామి, మహంకాళి స్వామి, తిప్పారపు శ్రీనివాస్, పాతిపెల్లి రవి, మెండె లింగయ్య పాల్గొన్నారు.


భుజంపై ఎత్తుకుని ఉట్టి కొట్టిస్తున్న ఎమ్మెల్యే మక్కాన్‌సింగ్


కమాన్‌పూర్‌లో..


పాలకుర్తిలో..


రామగిరి మండలం కల్వచర్లలో..



కాల్వశ్రీరాంపూర్‌లో ఉట్టి కొట్టే కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్న నాయకులు, పెద్దకల్వలలో మాజీ జడ్పీటీసీ గంట రాములు యాదవ్..

గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు


అధికారులతో సమీక్ష నిర్వహిస్తున్న జీఎం

రామగిరి, ఆగస్టు 26: గ్రీవెన్స్ దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని అధికారులకు ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు సూచించారు. సోమవారం జీఎం చాంబర్‌లో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో అధికారులకు పలు సూచనలు చేశారు. ఈ నెల 13న ఆర్జీ-1 ఏరియాలో గ్రీవెన్స్ డే సందర్భంగా ఆర్జీ-3 ఉద్యోగుల తమ వ్యక్తిగత సమస్యలపై సింగరేణి డైరెక్టర్ ఎన్‌వికె శ్రీనివాస్‌కు అందించిన దరఖాస్తులను సత్వరం పరిష్కరించాల్సిందిగా అధికారులకు సూచించారు. రోజు వారీగా వచ్చిన గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారానికి సంబంధించిన నివేదికను అందజేయాలని సూచించారు. సమావేశంలో అధికారులు ఉదయ్‌హరిజన్, రామారావు, సుదర్శనం, మతిన్‌హుస్సేన్, రాజేశం, సాయికృష్ణ, షరీఫ్ తదితరులు పాల్గొన్నారు.

నేత్రదానంపై అపోహలు వీడండి


డోనర్ కార్డులను అందజేస్తున్న సదాశయ ఫౌండేషన్ సభ్యులు

యైటింక్లయిన్‌కాలనీ, ఆగస్టు 26: నేత్ర దానంపై అపోహలను వీడాలని సదాశయ ఫౌండేషన్ ప్రధాన కార్యదర్శి లింగమూర్తి పేర్కొన్నారు. 39వ జాతీయ నేత్రదాన పక్షోత్సవాన్ని పురస్కరించుకుని సోమవారం ఆర్జీ-2 ఎంవీటీసీలో నేత్రదానంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా సింగరేణి ఉద్యోగులకు లింగమూర్తి అవగాహన కల్పించారు. అనారోగ్య సమస్యలు, ప్రమాదాల కారణంగా వేలాది మంది నేత్రాలను కోల్పోతున్నారని, మరణించిన వారి నేత్రాలు దానం చేస్తే అటువంటి వారికి చూపును ఇచ్చిన వారముఅవుతామని అన్నారు. మరణానంతరం నేత్రాలు వృధాగా పోకుండా మరో ఇద్దరి జీవితాల్లో వెలుగులు నింపుతాయని గుర్తించాలని అన్నారు. ఈ సందర్భంగా ఎంవీటీసీలో శిక్షణ పొందుతున్న 43 మంది సింగరేణి ఉద్యోగులు మరణానంతరం నేత్రదానం చేయడానికి అంగీకరించగా వారికి డోనర్స్ కార్డులను అందజేశారు. కార్యక్రమంలో సదాశయ ఫౌండేషన్ సలహాదారు నూక రమేష్, గౌరవ అధ్యక్షుడు సానా రామకృష్ణారెడ్డి, సభ్యులు శంకర్, రాజమహేందర్‌రెడ్డి, ఎంవీటీసీ మేనేజర్ మురళీకృష్ణ పాల్గొన్నారు.



కారుణ్య నియామకాల ఉత్తర్వులు అందజేత

రామగిరి, ఆగస్టు 26: సింగరేణి సంస్థ ఆర్జీ-3 డివిజన్‌లలో ఉద్యోగుల డిపెండెంట్‌లకు సోమవారం కారుణ్యనియామక ఉత్తర్వులను అందజేశారు. జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆర్జీ-3 జీఎం సుధాకర్‌రావు చేతుల మీదుగా పది మందికి ఉత్తర్వులను అందజేశారు. కార్యక్రమంలో అధికారులు శ్రీనివాస్, సుదర్శన్, సునీల్‌ప్రసాద్, నాయకులు వై.వీరావు, కొట రవీందర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

డిమాండ్‌ల పరిష్కారం కోరుతూ సీఐటీయూ వినతి


ఓసీపీ-2 మేనేజర్‌కు వినతిపత్రం అందిస్తున్న సీఐటీయూ నాయకులు

రామగిరి, ఆగస్టు 26: సింగరేణి కార్మికుల ప్రధాన డిమాండ్లను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ సోమవారం ఆర్జీ-3 డివిజన్ పరిధిలోని ఓసీపీ-2 మేనేజర్ రామారావుకు సీఐటీయూ నాయకులు వినతిపత్రం అందజేశారు. ఎన్నికల్లో గెలిచిన యూనియన్‌కు గుర్తింపుపత్రం జారీచేసి స్ట్రక్చర్ సమావేశాలు నిర్వహించా లన్నారు. లాభాల వాటా, సొంత ఇంటి కల, పెర్క్స్ మీద ఇన్కమ్ టాక్స్, సీఎంపీఎఫ్ వడ్డీ సమస్యలను వెంటనే పరిష్కారించాలని వినతిలో పేర్కొన్నారు. కార్యక్రమంలో నాయకులు దొమ్మటి కొమురయ్య, కుమార్, వెంకటేశ్వర్లు, మల్లిఖార్జున్, మీణయ్య, రామ్మూర్తి, శ్రీనివాస్‌రెడ్డి, అంజయ్య పాల్గొన్నారు.

ఏరియా సెక్యూరిటీ అధికారిగా అబ్దుల్

రామగిరి, ఆగస్టు 26: సింగరేణి సంస్థ ఆర్జీ-3 ఏరియా ఎస్ఎస్‌వోగా అబ్దుల్ షబ్బిరుద్దీన్ బాధ్యతలు స్వీకరించారు. ఈ మేరకు సోమవారం జీఎం కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జీఎం సుధాకర్‌రావు చేతుల మీదుగా ఉత్తర్వులను అందుకున్నారు.